Reg. No. 1118. 315858

నిడివత్రిక అణ్ణర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 1-12-1943 No. 203

రష్యను సేనలు జ్లోబిను సమీపించుతున్నవి

తూర్పు బెంగాలు విమానాశ్రయంపై దాడి

నష్టం అత్యల్పం

న్యూఢిల్లీ, నవంబరు 30:—

నిన్న సోమవారం మధ్యాహ్నం శత్రు బాంబర్లు పోరాట విమానాల రక్షణతో సహా తూర్పు బెంగాలులో మనవిమాన స్థావరాలలో నొకదానిపై దాడి గావించెను. అతి స్వల్పనష్టం కలిగెను. మన పోరాట విమానాలు తమకేలాటి నష్టం లేకుండా రెండు శత్రువిమానాలను నాశనమొనర్చి నాలుగింటిని పాడుచేసెను.

ముస్లింలీగునుండి రాజీనామా

రహుల్ అమీన్‌గారి ప్రకటన

కలకత్తా, నవంబరు 30:—

మౌలానా మహ్మద్ రహుల్ అమీన్‌గారు బంగరాష్ట్ర ముస్లింలీగు సభ్యత్వమునకు ఉపాధ్యక్ష పదవికి రాజీనామా యిస్తూ యీ క్రింది ప్రకటన గావించారు. బంగరాష్ట్ర ముస్లింలీగువారు నవంబరు 6 వ తేదీ సభలో నేను లేనప్పుడు నా అనుమతి లేకయే నన్ను లీగుసభ్యుడుగాను ఉపాధ్యక్షునిగాను చేర్చుకొనిరి. నేను మనఃపూర్వకముగా సభ్యత్వమును ఉపాధ్యక్షుపదవిని నిరాకరిస్తున్నాను. బెంగాలీప్రజాక్షేమం జమయత్ ఉల్ ఉలేమా ఇప్పటి ముస్లింలీగు వ్యవహారాలను ఖండించి జమయత్ ఉల్ ఉలేమా సభ్యులెవరూ లీగులో చేరరాదని ఆదేశించియుండెను. నేను ఉలేమా సభ్యుడై యున్నందున లీగుతో ఎట్టి సంబంధం పెట్టుకోలేను.

నాగపూరు టైమ్సుపై ధరావతు ఉత్తరవు

హైకోర్టులో అపీలునిరాకరణ

నాగపూరు, నవంబరు 30:—

19-7-43 వ తేదీని నాగపూరు టైమ్సు పత్రికలో ప్రచురించిన "ఆహారస్థితి" వ్యాసం ఆక్షేపణీయమనే కారణమున రాష్ట్రీయ ప్రభుత్వం ఆ పత్రిక ప్రచురణకర్త శ్రీ ఆర్. పి. దూబేగారికి రూ. 1750 ధరావతు చెల్లించమని ఉత్తరవు గావించెను. ఆ ఉత్తరవుమీద దూబేగారు నాగపూరు హైకోర్టుకు అపీలుచేయగా ప్రధాన న్యాయమూర్తి సర్ ఫ్రెడెరిక్ గ్రైల్, న్యా॥ వి. వి. యన్ బోసు న్యా. పోల్ గార్లు యీదినం అపీలును నిరాకరించిరి.

భారతదేశానికి కెనడా గోధుమలు

భారతక్షామ నివారణ సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

న్యూయార్కు, నవంబరు 29:—

కెనడా సప్లయిచేయుగల 10,000 టన్నుల గోధుమలను ఇండియాకు రవాణాకాగలందులకై నౌకలు సప్లయి చేయవలసిందని అమెరికాప్రభుత్వాన్ని శ్రీ బి. ఎన్. గుప్తగారు అర్థిస్తున్నారు. అమెరికాలో భారతక్షామ నివారణ సహాయకసంఘానికి గుప్తగారు అధ్యక్షులు.

ఆయన రాయిటర్ విలేఖరితో ఇలా చెప్పారు, "భారతదేశంలో ముఖ్యంగా బెంగాల్‌లో లక్షలకొలది ప్రాణాలు క్షీణించబడితే, బర్మారోడ్డువద్ద ప్రధాన ఆశ్రయాన్ని పునఃనిర్మాణంచేయడానికి అమితంగా వీలుకలుగుతుంది. అమెరికాపై బ్రిటను గట్టిగా ఒత్తిడితేగలదని విశ్వసిస్తున్నాము. మా సంఘంలో పనిజేసేవారందరు గౌరవోద్యోగులే. ఇండియాలోగల ప్రజాహిత సంస్థలు మేము అవసరములను మాకు తెలియజేయ ప్రార్థిస్తున్నాము."

టర్కీ భూకంపంలో నష్టాలు

అంకారా, నవంబరు 30:—

టర్కీ భూకంపంలో 2800 పైగా చనిపోయిరి. 150 గ్రామాలు 3 వేల యిండ్లకు పైగా నాశనమైనవి. ఉత్తర అనటోలియా లోస్తాలో వారాంతమున మళ్లీ కొన్ని మార్లు భూకంపం వచ్చెను. ఒకమారు 25 క్షణములసేపు ఉండెను.

కొరోస్టెను నుంచి రష్యనుల ఉపసంహారం



లండను, నవంబరు 30:—

గోమెలు ప్రాంతంలో జర్మనుసేనలను పెక్కుమైళ్లు వెనుకకు రష్యనులు తరిమివేశారని జర్మనువార్తాసంఘము ప్రకటించింది. జ్లోబినుమీదకు రష్యనులు దండెత్తుచున్నారు. జ్లోబినుకు 8 మైళ్లు దూరంలో ఉన్నారు. జ్లోబినుబద్ద జర్మనులకు బలమైన స్థావరం కలదు. కాని రష్యను సేనలు చాలా ముందుకు తోసికొనివస్తున్నాయి. చాలా చోట్ల జర్మను సేనలపైపుల ఆవరించుటయును జర్మనుసేనలొంగిపోవుటయును జరుగుచున్నది. నైటురస్యాగర్భంలోకి రష్యనుసేన చొచ్చుకొనిపోతూ ఉన్నది. జ్లోబినున్నూ, బొబ్రూయిస్కున్నూ ఇచట జర్మనుసేనలకు బలమైన స్థావరములే గాని యివి రెండున్నూ రష్యనులకు వశమయ్యేటట్లుగా ఉన్నవి. వెరిలీనానది ఉత్తరపు ఒడ్డున చేరియున్న రష్యను సేనలు బుబ్రూయిస్కు నుంచి వైటురస్యాలోని అనేక ప్రాంతములకు రైలుమార్గములు పోతూ ఉన్నవి.

చెర్కాసీకుంటుంది

నీపరునదిని రష్యనులు చెర్కాసీవద్ద దాటియున్నారు. అచట చెర్కాసీకి 5 మైళ్లు పడమరగానున్న రస్కాయాపోలానా అనే పట్టణమును రష్యనులు ఆక్రమించారు. క్రివాయిరోగుకున్నూ, నికోపోలుకున్నూ మధ్య రష్యనుసేన ముందుకు ఛేదించుకొని వచ్చింది.

కీవు వలయమువద్ద 18 దినములనుండియు 1 లక్ష 20 వేలమంది రష్యనులు పోరాడుచున్నారు. జర్మనులు చాలామంది హతులగుచున్నారు. జర్మనులు వెంటవెంటనే టాంకుదళములను తీసికొనివచ్చి పోరాటం సాగించుటలేదు. జర్మనుల టాంకుదళము త్వరలోనే అడుగంటిపోగలదు.

చెర్కాసీకి క్రెమెంచెగ్గుకు మధ్యనున్న ప్రదేశమును పూర్తిగా జర్మనులు ఆక్రమించుకొనియున్నారు. 60 మైళ్లనిడివిగల ప్రాంతం ఇది. చెర్కాసీకి 15 మైళ్ల దక్షిణంగా ఉన్న స్మీయా అనే పట్టణమును పట్టుకొనుటకు రష్యనుసేన ముందుకుపోతున్నది. ఇది మంచి రైల్వేజంక్షను. జర్మనులు ఇచటినుండియే నీపరువలయములోని యుద్ధరంగమున కంతకు సామగ్రులను సప్లయిచేస్తు ఉంటారు.

"కీవువలయమువద్ద జర్మనులు సాగించుచున్న ఎదురుదాడివల్ల జర్మనులకు ఏమిస్మీ ప్రయోజనం లేదు. కాని, ప్రస్తుతం వెంటనే జర్మనుసేనలు వెనుకకు పారిపోగల స్థితిలో లేవు. చాలాచోట్ల జర్మను సేనలు చిక్కుకొని విమానవస్థలో ఉన్నాయి. అందువల్ల కొంత వ్యవధి లేమకు లభింపగలందులకై కీవు వలయంలో బాగా ఎదిరించి పోరాడుతున్నారు.

కొరోస్టెనుపట్టణం రష్యనులు విడిచిపెట్టిరి

మాస్కో, నవంబరు 30:—

కీవుకు వాయవ్యంగానున్న బిటామీరుకు ఉత్తరంగానున్న కోరోస్టెనుపట్టణమును విడిచిపెట్టడమైనదని రష్యాప్రభుత్వం ప్రకటించెను.

నీప్రోపెట్రోవస్కుకు నైరృతిగా జర్మనుల యెదురుదాడులు నిరుపయోగము లగుచున్నవి. బ్నామెంకామీదను అపోస్టోలివో మీదను రష్యనువిమానాలు నిన్న బాంబులు వేసి అచటి రైలుమార్గమును ధ్వంసంచేసెను.

మాక్సువెల్, రైస్టన్ స్థానాలకు భారతీయులు

సర్కారుకు మరల కార్యవర్గ సభ్యత్వమా?

అన్నామలై యునివర్సిటిలో ఆంధ్రప్రశస్తి

నవంబరు, 30:

సుప్రసిద్ధాంధ్ర విద్యాధురీణులైన రా. సా. డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారి చిత్రపటమును నేటివుదయం సర్ ఆర్. కె. షణ్ముగం చెట్టిగారు అన్నామలై విశ్వవిద్యాలయమందు బహూర్గతి మొనరించిరి. వైస్ఛాన్సలరు యం. రత్నస్వామిగారు సభ కధ్యక్షతవహించిరి. షణ్ముగంచెట్టిగారు డా. నారాయణస్వామి నాయుడుగారి సుగుణములను ప్రస్తుతించి, ఈ చిత్రపటమును రచించిన ఆంధ్ర చిత్రకారులు యస్. యస్. చేమకూర్‌గారి ప్రావీణ్యమును కొనియాడిరి.

చర్చిలు, రూజ్వెల్టు, ఛాంగ్‌లు

కెయిరోలో రహస్య సమావేశం

లిస్బన్, నవంబరు 30:—

కెయిరోలో ఛాంగ్ కైషేక్, చర్చిల్, రూజ్‌వెల్టులు కలుసుకుని దీర్ఘకాలం సంప్రదింపులు జరిపినారని, పెర్షియాలో ఒక తావున మార్షల్ స్టాలినును కలుసుకునే నిమిత్తమై ముస్గరు బయలుదేరి వెళ్ళినారని రూమేగా తెలియవచ్చింది.

చరిత్ర ప్రసిద్ధమైన స్తూపముల (పిరమిడుల) నీడలో ఒక గుడారంలో ముగ్గురు పెద్దలు కలవనుకొని చర్చలు సాగించిరని వింటున్నాము. కెయిరో సమావేశంపై స్వల్పంలో ఒక సంయుక్త ప్రకటన వెల్వడగలదు.

సమావేశం జరుగుతున్నంతసేపూ బహిరంగ ప్రపంచంతో కెయిరో నగరానికి ఏవిధమైన సంబంధము లేకుండా జేసివేశారు.

మార్షల్ ఛాంగ్ కైషేక్ మదాంఛాంగ్‌తో సహా విమానయానంచేసి కెయిరో చేరాడు. ప్రెసిడెంటు రూజ్‌వెల్టు అంతే చేశాడు. చర్చిల్ ప్రధాని నౌకాయానం చేశాడు.

జర్మన్ జోస్యం

జెర్లిన్, నవంబరు 29:—

"ఇంగ్లండులో పార్లమెంటు ప్రారంభంలో ప్రసంగం జరిగినప్పుడు చర్చిల్ ఈజర్రె లేడు. అమెరికాలో ప్రెసిడెంటు రూజ్‌వెల్టును కొంతకాలమై కానము బహుశా ఇద్దరు సమావేశంకావడానికి వెళ్ళి వుండరు. టెహరాన్ (పెర్షియా) లోనో లేక మధ్య ప్రాచ్యంలో మరొక ప్రదేశంలోనో ఉభయులు కలుసుకుంటారా"నని జర్మను వార్తాసంస్థ సోమవారంనాడు ప్రకటించింది.

గత 2 సంవత్సరములుగా ఈ సమావేశం జరగవలెనని అనుకుంటున్నారు. గనక ఇప్పుడది జరగబోవడంలో ఆశ్చర్యమేమీలేదంటూ జర్మనువార్తాసంస్థవ్యాఖ్యానించింది.

స్టాలినుతో సమావేశము

ఈవారము జరుగును

స్టాకుహోం, నవంబరు 30:—

స్వెన్‌స్కాడాగ్ బ్లాడెట్ పత్రికకు విలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—ప్రధాని చర్చిలు, ప్రెసిడెంటు రూజ్‌వెల్టు యుద్ధనావలలో ఉ. ఆఫ్రికా వచ్చిరి. మార్షల్ స్టాలినుతో సమావేశము ఈవారము జరుగునని తెలియుచున్నది. ముఖ్యులగు బ్రిటిషు, అమెరికను నైనికాధికారులు రాయబారులు త్వరలోవచ్చెదరు. మార్షల్ స్టాలినుతో ప్రధాన నైనికాధికారియగు లిట్వినాఫ్ గారును, ఇతర గొప్ప నైనికాధికారులు, రాయబారులు వత్తురు. డా॥ లీస్నుగారు సభకు హాజరయ్యెదరు. కాని ప్రత్యేకముగా చర్చలలో పాల్గొనడు. ఫ్రెంచి నేషనల్ లిబరేషను కమిటీ ప్రతినిధి గూడ సభకు హాజరగును జర్మనీవారు లొంగుటకు విధింపదగిన షరతులను గూర్చియు, పోలెండు-రష్యా తగాదాను గూర్చియు సభలో నిర్ణయములు జరుగునని తెరను నందలి రాయబారవర్గములవారు నమ్ముచున్నారు. జర్మనీని ఆక్రమించుకొనియున్న దేశములవారికి ఒక ప్రోక్లమేషను గావింపబడును.

రూపాయినోటు

రూపాయినోట్లకొరకై సర్కారుకు అయ్యేఖర్చు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, నవంబరు 30:—

గవర్నమెంటు వారు అచ్చువేసే పిటపిటంటి ఒక రూపాయి నోటు 3 సెలలుకాగానే పాతబడిపోతున్నది. తిరిగి కొత్తనోట్లు అచ్చువేయవలసి వచ్చుచున్నది. ఒక్కొక్క నోటుకాగితం అచ్చువేయుటకు కాగితం ఖరీదుతో సహా నోటు 1 కి దమ్మిడీచొప్పున ఖర్చు అవుతున్నది. అందువల్ల దమ్మిడీకొక రూపాయి నోటు తయారవుతున్నది. ఈ విధంగా రూపాయినోట్లను చలామణీచేయుటకు నూరు రూపాయలకు 1 సంవత్సరానికి రూ. 6-4-0 చొ॥ సర్కారుకు ఖర్చు అగుచున్నది. ఇది ప్రజలు చెల్లించవలసిన పన్నులవల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో నుంచి ఖర్చుఅవుతున్న సొమ్ము.

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, నవంబరు 30:—

వైస్రాయి కార్యవర్గంలో హోం మెంబరుగానున్న మాక్సువెల్లుగారున్నూ ఖజానా సభ్యులును రెయిస్మనుగారున్నూ సస్లయి శాఖా మెంబరగు రామస్వామి మొదలియారుగారున్నూ తమపదవులనుంచి రాబోయే 1944 సం॥లో విరమిస్తారు.

మాక్సువెల్లుగారు గాని రెయిస్మనుగారు గాని ఇంకా మరికొంతకాలం ఆ పదవిలో ఉండి పని చెయ్యడానికి అంగీకరించేటట్లుగా లేరు. కనుక స్థానానికొత్తవారిని నియమిస్తే, కొత్తగా వచ్చేవారు భారతీయులుగా ఉండవచ్చును. కాబట్టి వైస్రాయి కార్యవర్గములో భారతీయ సభ్యులసంఖ్య మరింత ఎక్కువ కాగలదు.

బెంగాలు రాష్ట్రంలోని క్షామమువల్ల ఇండియా గవర్నమెంటువారి దృష్టి వ్యవసాయాభివృద్ధిమీద లగ్నమైనది. అందువల్ల వ్యవసాయ వ్యవహారములకొక ప్రత్యేక సభ్యుడిని నియమించేటట్లుగా ఉంది. కొత్త వైస్రాయియగు వావెల్ ప్రభువు ప్రజల ఆర్థికాభివృద్ధికై ఎక్కువ కృషిచేయవలెనంటున్నాడు. కనుక ఆవిషయమై ప్రత్యేకంగా శ్రద్ధవహించడమగును. అది ప్రత్యేకంగా ఒక సభ్యునకు ఒప్పచెప్పబడును. యస్. ఆర్. సర్కారుగారు ఢిల్లీకి వచ్చియున్నారు. వైస్రాయిని కలిసికొని మాటలాడుతున్నారు. బహుశః వీరు తిరిగి వైస్రాయి కార్యవర్గంలోకి రావచ్చు. ఆయాసభ్యులకు గల స్థానపరిశ్రమలను మార్చి చేయడం కొంత జరుగవచ్చును.

వైర్లెస్ రహదార్లు

అమెరికా బ్రిటనుల పోటి

వాషింగటన్, నవంబరు 29:—

ప్రస్తుతం ఆస్ట్రేలియాకు రేడియో సర్క్యూట్ అంతా బ్రిటిషువారి వినియోగం కోసం మాత్రమే వినియోగమవుతున్నదనీ, ఇండియా ఆస్ట్రేలియా, కేప్‌టవునులకు నేరుగా వైర్‌లెస్ సంబంధం అమెరికా ఏర్పాటుచేసుకోడానికి బ్రిటిషు సర్వాధికారంవల్ల వీలుకలగడంలేదనీ, ప్రపంచపు వైర్‌లెస్, కేబిల్ మార్గాలన్నీ అందరికీ అనువుగా అందుబాటులో వుండేటట్లు చేయవలెననీ, వార్తలు అందరికీ సులభంగా అతి చౌకబారు పద్ధతిలో చేరేటట్లు చేయవలెననీ అమెరికా వైర్‌లెస్, కేబిల్ రహదారి వ్యవహార నిర్ణయ సంఘాధ్యక్షుడు జేమ్స్‌లాలెన్ స్పష్టపరచాడు.

యుద్ధం ముగియకమునుపే, శాంతి సమావేశపు గడబిడ లేకమునుపే బ్రిటను అమెరికాలు మిత్రభావంతో సంప్రదింపులు జరుపుకొని ఈ సమస్యను పరిష్కరించడంద్వారా అమెరికా స్థితి అభివృద్ధిపొందవలెనని ఆయన సూచించాడు.

నిషేధచట్టం రద్దుచేయరాదు

కడప మునిసిపల్ సంఘంవారి తీర్మానము

కడప, నవంబరు 29:—

ఈదినము సాయంకాలము అడ్వకేటు శ్రీ జి. రామచంద్రరావుగారు కడప మునిసిపల్ జరుగు సమావేశములో ఈ క్రింది తీర్మాన ముపపాదించిరి. "నెన్నరాష్ట్ర ప్రభుత్వమువారు ప్రజాప్రతినిధులచే ప్రవేశపెట్టిన మద్యపాన నిషేధచట్టమును రద్దుచేయుటకు నిర్ణయించినందులకు 'ఈ కౌన్సిలు వారు విచారమును వెలిబుచ్చుచూ ఈ విషయముపై ప్రజాభిప్రాయమును ఆదరించి మరల మద్యపాన నిషేధచట్టమును పునరుద్ధరింపవలెను" ఈ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. రావుసాహెబ్ పి. శేషయ్య శ్రేష్ఠిగారు (మునిసిపల్ చేర్‌మెన్) అధ్యక్షతవహించిరి.

కుప్పం పంచాయితీబోర్డు

కుప్పం, నవంబరు 29:—

చిత్తూరు జిల్లాలోని కుప్పం పంచాయితీ బోర్డువారు నేటిదినం జరిగిన సమావేశంలో నాల్గు జిల్లాలలో మద్యపాన నిషేధచట్టపు సస్పెన్షను ఉత్తరవును రద్దుచేయవలయునని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించిరి.

ఆంధ్రాభ్యుదయము

డా॥ మంత్రిప్రగడ నరసింహారావుగారు

పిఠాపురం కాకినాడ, విశాఖపట్నం మెడికలు కళాశాలలో వైద్యపరీక్షలయందు ఉత్తీర్ణులై కలకత్తాలోని హైకోర్టునకు ఇన్‌స్టిట్యూట్ నందు పుష్టికర ఆహార విషయమై పరిశోధనలు సలిపిరి. వీరు రాక్‌ఫెల్లరు స్కాలరుషిపు పొంది పుష్టికర ఆహారము గూర్చి ఉన్నతపరిశోధనలు జరుప అమెరికాకు వెళ్లియున్నారు. వీరివయస్సు 30 సంవత్సరములు.

బొంగా ఆస్ట్రేలియనుల స్వాధీనమైనది

వాన్ పాపెన్ టర్కీ ప్రయాణం

జెర్లిన్, నవంబరు 30:—

టర్కీకి జర్మన్ రాయబారియగు వాన్ పాపెన్ తిరిగి అంకారాకు ప్రయాణమై పోయినాడు. ప్రస్తుతం అతడు బుఖారెస్టు (హంగరీ ప్రధాన నగరం) లో వున్నాడనీ ఇంతకు మునుపే జర్మను వార్తాసంస్థ ప్రకటించింది. బుఖారెస్టు నగరంనుండి వాన్ పాపెన్ రైలులో ప్రయాణం చేశాడని తెలుస్తున్నది.

శాంతి సూచనలను గురించి తమ ఆస్థానంలో ఆలోచనలు జరిగినవని ప్రాకిన వదంతులు నిరాధారములని పోప్‌నగరంలోనుండి ప్రకటించిన సమాచారమును నేడు జర్మన వార్తాసంస్థ వెల్లడిజేసింది.

నిర్నిబంధంగా లొంగిపోవడానికి ఒక్కసారిగా అంగీకరించడానికి మనసొప్పక, జర్మనులు శాంతిప్రతిపాదనలను అనేకవిధంగా చేయిస్తున్నారని జూరిక్‌నుండి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

జర్మనులు శాంతిసూచనలను చేసినారనే ఒక జనీవా పత్రిక అనుమానిస్తున్నది.

కార్డెల్ హుల్ పూహ

వాషింగటను, నవంబరు 29:—

"నేను మీకు ఏసంగతీ కూడిగా చెప్పిదాకా ఏమీలేదనుకుని గప్‌చుప్‌గా వుండిపొండి" అని నేడుపత్రికావిలేఖరులతో అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్ హుల్ ప్రకటించాడు. మిత్రమండలి దృష్టిని యుద్ధసన్నాహంనుండి మరల్చుటకై యిది అక్షరాజ్యములు పన్నిన పన్నుగడలైవుండగ వచ్చునని కార్డెల్ హుల్ ఊహించాడు.

పోప్‌నగరంపై బాంబులు వేయ వద్దనగ పోప్ తిరిగి విన్నవించినాడా అన్న ప్రశ్నకు సమాధానమునిస్తూ, "దానిపై బాంబులు వేయడంవల్ల వీసమంతకూడా మిత్రమండలికి ప్రయోజనంలేదు. నిజానికి పోప్‌నగరాన్ని రక్షించినందువల్లనే మిత్రమండలికి క్షేమం చేకూరగలదు."

పి. సుందరయ్యగారికి 144 శిక్షకు ఉత్తరువు

తెనాలి, నవంబరు 30:—

తెనాలితాలూకా అనంతవరంగ్రామంలో కమ్యూనిష్టు పార్టి నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ఉపన్యసింపరాదని 144 శిక్షనుప్రకారం ప్రభుత్వంవారు నోటీసును శ్రీ సుందరయ్యగారికి అందజేసిరి.

చెరుకుపల్లి కేసులో శిక్ష

తెనాలి, నవంబరు 30:—

బేపల్లెతాలూకా చెరుకుపల్లి రిజిస్ట్రారు ఆఫీసు తగులబెట్టిన కేసులో శ్రీ తాడేపల్లి రాధాకృష్ణమూర్తిగారికి 2 సంవత్సరముల కఠిన శిక్ష విధించుచు స్పెషల్ డ్యూటి కలెక్టరుగారు తెనాలి మకాములో నిన్నటిరోజున తీర్పు జెప్పిరి.

శ్రీ అలవర్తి వెంకటరత్నంగారి వెరోలు

తెనాలి, నవంబరు 30:—

తెనాలి తాలూకా యడ్లపల్లి వాస్తవ్యులు శ్రీ అలపర్తి వెంకటరత్నంగారిని ప్రభుత్వంవారు 15 రోజులు పెరోలుపై విడుదల గావించి యుండిరి. తిరిగి 1 నెల దినములు పెరోలు గడువును ప్రభుత్వమువారు పొడిగించిరి.

నిడుబ్రోలు రాజకీయఖైదీల విడుదల

నవంబరు 28:— శ్రీమతి తుమ్మల దుర్గాంబి సుఖవాసి శ్రీయుతరాంబాగార్లు వెల్లూరు జైలు నుంచి విడుదలై వినయాశ్రమము వచ్చిరి.

వెరోలుమీద నేతి చలపతి రావుగారి విడుదల

గుంటూరు, నవంబరు 30:—

శ్రీయుత నేతి చలపతిరావుగారు వారి తండ్రి జబ్బుగా నుండుటవల్ల ప్రభుత్వమువారు ఉత్తరువువల్ల 1 నెల పెరోలుమీద వెల్లూరు జైలునుండి విడుదలకాబడి గుంటూరుకు నిన్న నేవచ్చిరి.

పసిఫికులో జపానువారి క్రొత్తసన్నాహములు

వైరృతి పసిఫిక్కు, నవంబర్ 30:—

న్యూగినీలోని వాయవ్యభాగంలోని పాపెలెబ్బర్గును ఇటీవల ఆస్ట్రేలియనుసేన ఆక్రమించింది అనటినుండి ముందుకుపోయి బోంగాను ఇప్పుడు ఆక్రమించింది. ఆస్ట్రేలియాలోని ఆదిమజాతులు ఇక్కడ నివసిస్తున్నారు. ఇది యుద్ధతంత్రానికి మంచిఆయువుపట్టుగా ఉంది. కొలదిదినములక్రిందట పినోకొండను ఆస్ట్రేలియనులు ఆక్రమించినప్పిమ్మట ఇక్కడ ఒకవలయమును ఆస్ట్రేలియనులు ఆక్రమించుకోవలసినదిగా మిగిలియుండెను. ఈ వలయంలో చాలా పర్వత ప్రాంతాలను ఆస్ట్రేలియనులు ఆక్రమించారు. అనటినుండి జపాను సైనికులు బోంగావైపుకు వెనుకకు తరిమివేయబడిరి. ఈ అరణ్యప్రాంతంలో పినోకొండ చాలా ఎత్తయినది.

హువాను ద్వీపకల్పంలో పాపెలెబ్బర్గుకు బోంగాకు ఉత్తరంగా 25 మైళ్ల దూరంలో, సముద్రతీరానికి 5 మైళ్ల దూరంలో పినోకొండ వున్నది.

ఇప్పుడు బొంగానుంచికూడా జపాను సేనలను ఆస్ట్రేలియనులు తరిమివేసి ఆక్రమించారు.

జపానువారి క్రొత్త సన్నాహములు

సిడ్నీ, నవంబరు 30:—

టిమారునుంచి తూర్పుగాడచ్చి న్యూగినీవరకు జపానువారు తమ రక్షణ శ్రేణులను వృద్ధి చేస్తున్నారు. తాత్కాలికంగా కొత్త విమానాశ్రయములను ఏర్పాటుచేస్తున్నారు: కాని యీ కొత్త విమానాశ్రయములమీద విమానాలు దాడివెడలి బాంబులువేస్తున్నాయి. డచ్చి ఈస్టుఇండీసు దీవులమీద ఆస్ట్రేలియానుంచి మిత్రవిమానాలు నిరంతరంగా దాడి వెడలి బాంబులు వేస్తున్నాయి. ఇందువల్ల ఆప్రాంతాలలోని లోహములను మరియు పదార్థాలను జపానువారు తయారుచేసి తీసికొని పోవుటకు ఆటంక మేర్పడుటయేగాక, ఆ దీవులను మున్ముందు రక్షించుకొనడం యెట్లో గదా అనే ఆతురత జపానువారికి కలుగుతున్నది.

నిన్న మిత్రవిమానాలు సొలొమను దీవులలోని బూకామీదను బోగెన్‌విల్లీ మీదను బాంబులు వేశాయి. బూకామీద 105 టన్నుల బాంబులను వేశాయి.

జేలీ తిరిగి చైనాసేనల వశమైంది

చాంగ్టేలో జపాను సేనలు ప్రవేశించాయి

చుంకింగు, నవంబరు 30:—

నిన్నటి దినమంతయు మధ్య చైనాలోనున్న చాంగ్టేవద్ద యుద్ధం తీవ్రంగా జరుగుతూనే ఉన్నది.

జపానుసేనలు నలువైపుల ఆవరించినవి. చాంగ్టేపై పడమర లంగటానోవద్ద చైనాసేనలు చాలా తీవ్రంగా పోరాడుచున్నది. అనటినుండి జపానుసేనలు తరిమివేశాయి.

చాంగ్టేవద్ద చాలా ధైర్యసాహసాలతో చైనాసేనలు పోరాడినందుకు అభినందిస్తూ అనటి చైనాసేనలకు చైనాప్రభుత్వం సందేశం కూడా పంపించింది. కాని జపాను సేనలు చాంగ్టేనగరంలో నిన్నప్రవేశించాయి. తూర్పు వైపునుంచీ ఉత్తరపు వైపునుంచీ ప్రవేశించాయి. అని చుంకింగు రేడియో ప్రకటించినట్లుగా న్యూయార్కులో వినిపించింది. కాని చాంగ్టేలో ఇంకా చైనాసేనలు సంకులసమరంచేస్తూ కలియబడి పోరాడుతున్నవి.

జేలీ చైనాసేనల వశమైనది

జేలీవద్దనుంచిన్ని టావోట్సువా వద్దనుంచిన్ని జపానుసేనలను చైనావారు తరిమివేశారు. ఈప్రాంతం చాంగ్టేకు పడమరగా ఉంది. జపాను సేన యీమాసనదివరకు పారిపోయింది. జేలీని చైనాసేనలు శనివారంనాడు పట్టుకొన్నవి.

పాతనగలను

బంగారము, వెండిసామానులు, వజ్రాలు మొదలయినవి మేము కొనెదము. బజారు ధర ప్రకారము, నగదుగా యిచ్చెదము.

జగన్నాథ్స్ జ్యూయలరి యెక్స్‌చేంజి,

52, చైనాబజారురోడ్డు, మేడపైన, మదరాసు.

అఖిల భారతమండల పశువులసంత మరియు వ్యావసాయిక పారిశ్రామిక వస్తు ప్రదర్శనములు

తే 15-3-1944 మొదలు 19-3-1944 వఱకు

ఒంగోలు అఖిల భారతమండల పశువులసంతలు, వ్యావసాయిక పారిశ్రామిక వస్తుప్రదర్శనములు, ఒంగోలుపురమున 1944 సం॥రం మార్చి నెలలో జరుగును. ప్రదర్శకులకు (Stalls) స్టాల్స్ ఏర్పాటు చేయబడును. నిర్ణయించబడిన స్థలము కొలది మాత్రమే గావున ప్రదర్శనములలో పాల్గొనదలచిన వారి కౌశాఖంగము గలుగకుండ కార్యదర్శి పేరట ఉత్తరప్రత్యుత్తరములు త్వరలో జరుపుకొనవలయును. నీటివసతులు, విద్యుద్దీపములవసతులు సర్వత్ర చేయబడును.

నిరాశములు ద్రవ్యరూపకముగాగాని ప్రత్యేకబహుమానముల రీతిగాగాని యివ్వదలచిన యుదారులు సత్వరమే తెలుప ప్రార్థితులు.

తంతి అడ్రస్ "Cattle"

కార్యదర్శి,
పశువులసంత సంఘము, ఒంగోలు.

కావలెను నటీనటులు, డ్యాన్సర్లు, గాయకులు (స్త్రీపురుషులు) హిందీపాటలు తెలిసినవారు కావలెను. తాముకోరు కనీసపుజీతమును తెలుపుతూ, ఫోటోలతోసహా వ్రాసికొనగోరెదము. The General Manager, Argos, Lallaguda, Secunderabad. (Dn.)

ఏజంట్లు కావలెను
శుభ్రమైన కాశ్మీరపు ఉన్ని పౌను రు. 12 పుల్ ఓవర్సు 13 రు. పిల్లలకు 11 రు. 5
G (2-85)
ALLIED TRADERS,
LAHORE.

చీట్లవేకల అమ్మకము
నికరమైన ధర గ్రోసు రూ 48/- లు. దినుపు అడ్డనుకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. జ్ఞానసాగర్ లిత్రో వర్క్స్, బజారువాడి, బొంబాయి 4. బాబులు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయవలెను.
DNYANSAGAR.

నోటీసు

మద్రాసు కార్పొరేషను, మద్రాసు ప్రాంత కసాయిశాల లోడ్డులో 12 బాడుగ ఇండ్లు కట్టుటకు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే ది. 1943 డిశెంబరు 10 వ తేదీ శుక్రవారము మ॥ 3 గం॥లు వరకు టెండర్లు తీసుకొనబడును. కంట్రాక్టుయొక్క బిలువ దాదాపు రూ. 10,800/-లు. కార్పొరేషను ఖజానాలో రూ. 225/-లు టెండరు డిపాజిట్టుగా చెల్లించి సదరు రసీదును ప్రతి టెండరుతోను జతపర్చవలెను. టెండర్లు తెరచుకాలములో కొక్కము గాని, నెక్కు గాని, యితరదోర్పాట్లు గాని అంగీకరింపబడవు. సెట్టు 1 టికి రూ. 10/-లు చొప్పున ఇంజనీరుగారివద్ద చెల్లించినచో అచ్చువేయబడిన టెండరు, అగ్రిమెంటు ఫారములు, వగైరాలు సప్లయి చేయబడును.

రిప్పన్ బిల్డింగ్సు
29-11-1948
ఒ. పుల్లారెడ్డి,
కమీషనరు.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీర్లుచేసి పంపిన డేమీమహిమచే ఫలితములు వ్రాసి మీసీర్లు కవరుసహా పంపుటకు రు1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు. 2.
పండిత నేమాని సోమేశ్వరశర్మ, కాకినాడ

నవయౌవనము

వీర్యవృద్ధికి ఎ. పి. యాకుతి శ్రేష్ఠమైన మందు. తేజస్వంతమైన పుంసత్వమును నిచ్చి, పీడించిన పక్షవాతములకు పటుత్వము చేకూర్చి ఎర్రరక్తపు దాంపత్య జీవితమునొక్క ఆనందమును కలుగజేయును. మణి పిసా రు. 10/- మదనమంజరీఫార్మసీ, 134, సైదాపేటారు, మద్రాసు బెజవాడ:-త్రివేణి మెడికల్ స్టోర్సు, పాతబస్టాండు రోడ్డు. కాకినాడ:-లక్ష్మీనారాయణ అండ్ కో. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:-బాంబే డ్రేడింగు కంపెని.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
హెడ్డాఫీసు: ఏలూరు.
కేటలాగు, సలహా ఉచితము.

దివ్యమైన అవకాశము
రంగులకు, రసాయనములకు, హైడ్రోజనేరికి రేషనింగు లేదు
స్టాకులు భారీగా అన్నుకమునకు ఉన్నవి. మీ స్టాకులను లాభకరముగా నూర్చుకొనుడు వివరములు క్రింది అడ్రసుకు వ్రాయుడు:-
CHATRABHUJ K. MAVJI,
70, Vadgadi, BOMBAY 3.
మంచి మరతులమీద పలుకుబడి గల కాన్వాసరులు కావలెను.

కురుపులు, మొటిమలు, వ్రణాలకు, అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.
మీ కెమిస్టులవద్దను బజారులోను దొరకును.
D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

సంతి ఫలహారిక శాస్త్రవిదుల వారి
క్షీరవర్ధని
చనిపాలనువృద్ధిచేయును అమ్మకోట్లదొరకును
ఆయుర్వేద నిలయము, బెజవాడ.

గంటలపంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ పంచమి 1943 సం॥ డిసెంబరు 2 గురువారం
శు॥ పం॥ 1-44 శ్రవ రా 2-9 వర్జ్యం ఉ 7-31 ల 9-0 కు.
శు॥ షష్ఠి డిసెంబరు 3 శుక్రవారం
శు॥ మ ఉ 11-23 ధని రా 12-28 శేష వర్జ్యం ఉ 7-22 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ చవితి బుధవారము

అపూర్వ సమావేశం

మిత్ర ప్రభుత్వనాయకులు నల్లుసను అచిరకాలముననే సమావేశముగా నుండిరని పలుదినములుగ వార్తలు దెలుపుచున్నవి. ఇట్టి సమావేశ మవసరమని రెండు వత్సరములకు పైగా మిత్ర దేశములలో పలువురు హెచ్చరించుచుండిరి. అయినను ఇంతకాలము రూజ్వెల్టు చర్చిలు మాత్రము సమావేశమై తమలో తాము సంప్రదించుకొని యుద్ధవిధానముల నిర్ణయించుకొనుచుండిరేగాని, స్టాలిన్ సేనానినిగాని, చాంగ్ సేనానినిగాని తమ సంప్రదింపులలోనికి చేర్చుకొనియుండలేదు. అందుకు కారణములేమైనను, మిత్ర రాజ్యముల ఐక్యతకు ఇంతకాలముగ ఇది గొప్పలోపముగ గన్పించుచుండెనని అంగీకరించకతప్పదు. మాస్కో నందిటీవల జరిగిన మిత్రవిదేశాంగ మంత్రుల సమావేశమువలన నీ మహోపాలు కొంతవరకు తొలగినవి. దానిని పూర్తిగ తొలగించుకొనుటకు ఇపుడు జరుగనున్న మిత్రనాయక సమావేశమున కవసరమగు కార్యకలాపమంతయు గూడ అపుడే నిర్ణయింపబడెను. కనుక, కెయిరోలో రూజ్వెల్టు, చర్చిలు, చాంగ్ సేనాని లిపుడు సమావేశమైనను విషయ మెవరికిని ఆశ్చర్యము గొల్పదు. కాని ఈ సమావేశమునకు స్టాలిన్ సేనాని యెందుకు రాలేదు? ఆతనితో సంప్రదించుటకు టెహరాన్‌లో వేరొక సమావేశము నేల జరుపవలసి వచ్చినది. ఆచర్చలకుందు చాంగ్ సేనానిగూడ పాల్గొనునాయని కొందరి కింకను సందియములు గలుగవచ్చును. మిత్రనాయకుల సమావేశ ఫలితముల గురించి పిమ్మట గావింపబడు ప్రకటన వలనగాని ఆ సందియములు తొలగుట కష్టము.

మిత్రనాయకులీ సమావేశమున చర్చించునంశముల కడురహస్యముగ నుంచుకొనిరను విషయము నిజమే. కాని నేటి యుద్ధపరిస్థితిని గమనించుచో వీని నూహించుకొనుట కష్టముగాదు. సోవియటు సేనలు జర్మను సైనికయంత్రమును శిథిలమొనర్చుచు, ప్రాత రష్యాసరిహద్దులకు తరుముచున్నవి. రష్యను సేనలీ శీతలియందు తమ ప్రాతసరిహద్దుల నాక్రమించుకొనుటయేగాక బాల్టికురాష్ట్రములలోనికిని పోలండులోనికిని గూడ చొచ్చుకొని పోగల్గినను ఆశ్చర్యముండదు. రష్యా ఆత్మరక్షణకు 1941 సం॥పు సరిహద్దులవరకును రష్యను లాక్రమించుకొనుటవలనగని సోవియటునాయకులు దెలుపుచున్నారు. పోలండువంటి మిత్రదేశముల కిది హృదయశల్యముగనున్నది. మిత్రనాయకులీ వ్యవహారమును నర్దుబాటు చేయుటకు అపారమగు ఓపికను ప్రతిభావిశేషములను గన్పరుపవలసియుండును.

అక్షరాజ్యముల కొసగదగు సంధిషరతులుగూడ ఈ సంప్రదింపులలో ప్రధానమగు స్థాన మాక్రమించు ననుటకు సందియములేదు. సంగ్రామానంతరము ఐరోపారాజ్యముల స్వరూపమును, అన్యోన్యసంబంధములనుగూడ చూలవర కీషరతులపైననే ఆధారపడియుండును. జర్మనీ 'బేషరతుగా లొంగిపోవలెన'ని మిత్రనాయకు లిదివరకే ప్రకటించియుండిరనుట నిజమే. కాని అది యెంతవరకుచితము? అంతకంటె జర్మనీ యెడల మిత్రరాజ్యముల వైఖరిని స్పష్టతరముగ వెల్లడించుటుచితమగాదాయని మిత్రదేశములలో చాలమంది. మథనపడుచుండిరి. హిట్లరు మొదటినుండియు గూడ "ఈ సంగ్రామమున జర్మనీ యోడిపోయిన యెడల పతితమై పోవలసినదే గాని అనేకశతాబ్దముల వరకిక తలయెత్తుకొనజాల"దని జర్మనుప్రజలను బెదరించుచున్నాడు. అందుచే "తుదిజర్మనుపౌరుని బాంబెలో ప్రాణమున్నంతవరకును గూడ నిలచి విజయముకొరకు పోరాడవలెన"ని హెచ్చరించుచున్నాడు. జర్మను సైనికులలో అనేకులింకను ఇంత ఆవేశముతో పోరాడుచుండుట కీ భయమే చాలవరకు కారణమనుట అతిశయోక్తి గాదు. బేషరతుగా లొంగిపోవలెనని రూజ్వెల్టు - చర్చిలు లు గావించిన ప్రకటన, జర్మను ప్రజలయందు భయమును తగ్గించుటలేదు. దానిని తగ్గించువరకు, పోరాటమును విరమింపవలెనను ఆశ జర్మను ప్రజలలో వ్యాపింపదు. దీనివలన సంగ్రామమింకను చాలకాలము వరకుసాగి ఉభయపక్షములును గూడ వినాశకరమగు నష్టములకు గురికావలసియుండురు. సంగ్రామమును త్వరితముగ ముగింపవలెనని గోరుచున్న రష్యనునాయకులకిది యెంతవరకు రుచించునో చెప్పుటకష్టము. అందుచేతను, జర్మనుప్రజలను, నాజీనాయకత్వముపై తిరుగుబాటుచేయుటకు లోనర్చుటకునుగూడ, మిత్రనాయకులు జర్మనీయెడల తమ వైఖరిని సమావేశమున స్పష్టముగ వెల్లడింపవచ్చును.

క్రైస్తవ పీఠాధిపతియగు 'పోప్' ద్వారా జర్మనీ సంధిషరతుల సూచించెనని వదంతులుగనున్నవి. ఇంతకెట్టి సత్యమును లేదని జర్మనువార్తాసంఘము ప్రకటించెను. కాని, నాజీనాయకులు పైకెంత కాదనుచున్నను, చాలనెలలుగ వారు యుద్ధవిరామ ఒడంబడికకై ప్రాకులాడుచున్న విషయము జగద్విదితము. ఈ సందర్భమున పోపుగూడ యుద్ధవిరామమును గోరుచు "మేము శాంతిని ఆర్థించుచున్నాము. కాని ఆశాంతి భయమువలన గాని, బలాత్కారము వలనగాని, ద్వేషమువలనగాని నెలకొల్పబడినదిగ నుండరాదు. ధర్మమైనను, న్యాయమైనను, సత్యమైనను సౌభ్రాతృత్వ ప్రేరితమగు ఔదార్యమైనను ఆధారపడియుండవలెను." అని ప్రకటించెను. ప్రపంచమున సుస్థిరమగు శాంతిని నెలకొల్పవలెననినచో పై శాంతిసూత్రములననుసరింప వలసియుండు ననుట సత్యము. మిత్రనాయకులు నిర్ణయములు గావించుకొనునపుడు పై సూత్రముల నెంతవరకు దృష్టియందుంచుకొనెదరో చూడవలసియున్నది.

మార్షల్ గొడవను కామన్సులో చర్చిస్తారు

లండను, నవంబరు 29:— బ్రిటిషు పార్లమెంటు సభ్యులు మార్షల్ గొడవను కామన్సు సభ రెండవ సమావేశంలో చర్చిస్తారు.

పోర్చుగల్ రేడియో ప్రకటన

పోప్ సందర్శనార్థం వచ్చిన వాన్ హెచెన్ పోప్‌తో సంప్రదింపైన పిదప రోమ్‌నుండి విమానంలో తిరిగి బెర్లిన్ వెళ్లెనని పోర్చుగల్ రేడియోలో ప్రకటించారు.

మాతృభాషకు ప్రధాన స్థాన మొసంగవలెను

యువకులకు సర్ షణ్ముఖం చెట్టిగారి సలహా

అన్నామలైనగరు, నవంబరు 30:— అన్నామలై విశ్వవిద్యాలయ 18 వ పట్టపదానమహాసభ నేటి ఉదయము ఛాన్సెలరు సర్ అర్థర్ హోపుగారి అధ్యక్షతన జరిగెను. సర్ ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారు పట్టప్రదానోపన్యాసము గావించుచు యుద్ధమునుగూర్చియు, నాజిజము, ఫాసిజములవల్ల ప్రపంచమునకు కలుగుచున్న అనర్థమునుగూర్చియు వివరించి యిట్లు చెప్పిరి:—

బ్రిటిషుసామ్రాజ్యతత్వమును నేను చెమకు పేసికొని వచ్చుచున్నానని యెంతమాత్రమును తలపవలదు. ఆఫ్రికాఖండములోనున్న సైనికుల రక్తము ఆరిపోకముందే దక్షిణఆఫ్రికాలో పునజాతివారికి దుర్భరమగు అవమానములు కలిగింపబడుచుండగా ఆత్మగౌరవము కల నేను కామన్ వెల్తులో మా స్థానము విషయమై యెట్లు గర్వపడగలను? ఇప్పటికి కొత్తపట్టభద్రులు యుద్ధప్రయత్నములకు అన్నివిధముల తోడ్పడవలెనని కోరుచున్నాను. స్వార్థమును విచారించినను, మానవశ్రేయస్సును విచారించినను మనము యుద్ధమునకు తోడ్పడుటవలన పరమసుఖమగుచున్నది. జపాను అక్షరాజ్యముల వైపున నున్నంతవరకు, అక్షరాజ్యములు గెలుచుచో తమ దేశమునకు పట్టుగతి విషయమై భారతీయులకెట్టి భ్రమలు నుండజాలవు.

మానవసేవయే భగవత్సేవ

సాంఘిక భద్రతకును, మానవసౌభాగ్యమునకును అమలు చేయబడు స్కీములకు వచ్చిన కేవ చాలాపరకు తోడ్పడును. చిన్నచిన్న గ్రామములయందును, పల్లెలయందును క్రైస్తవ మిషనరీల సాంఘిక సేవ గావించుచున్నారు గొప్ప తత్త్వశాస్త్రముచే నలరారుచున్న హిందూమతము తన అనుయాయులలో రిట్టి సాంఘిక సేవా నిరతి నెందుకు కలుగజేయకపోయెను? హిందూమతము యితరులను తనమతములో కలుపుకొనునది కాకపోవుటవల్లనా? సేవచేయుట అవసరమని గొప్పమతప్రచారకుడు చెప్పకపోవుటవల్లనా? ఈ ప్రశ్నోత్తరము నాకు సంతృప్తి గొలుపకున్నది. హిందువులు పైతము మానవసేవకై తమ జీవితములను అర్పణచేయ వీలగునని రామకృష్ణ మిషను స్థాపనవల్ల స్పష్టమగుచున్నది. మతమువల్ల హిందువులకు ఈ సేవానిరతి కలుగకపోయినదనిన్నిచ్చివిద్యాలయములలో నలవరుచుకొన్న జ్ఞానమైనను మీకు ఈ సేవా నిరతి కలుగజేయవలసియున్నది. మానవసేవయే భగవత్సేవయని విజ్ఞానధనము లేరుంగ గలరు.

సాంకేతిక విద్య

ఇతరదేశములలో సాంకేతిక విద్య చాలా అభివృద్ధియైనందుకు సంతసింపవలెను. దేశప్రజలస్థితి సర్వతోముఖముగా నభివృద్ధి జెందవలసినచో శాస్త్రజ్ఞానమును, శాస్త్రపరిశోధనలను మనము సంపూర్ణముగా ఉపయోగించుకొనవలసి యున్నది. సాంకేతిక విద్యాభివృద్ధికి, పరిశోధనకు మంచి యేర్పాట్లు చేయవలసియున్నది. కాని విశ్వవిద్యాలయములు సాంకేతిక సంస్థలుగా మారవలెననియు, సామాన్య విజ్ఞానమునకు, సాహిత్యమునకు విశ్వవిద్యాలయములలో, తావుండరాదను అభిప్రాయమును చేనెన్నటికిని అంగీకరింపను. శాస్త్రబోధ ముఖ్యమేయైనను విశ్వవిద్యాలయములలో కొన్ని యైనను మానవుల విజ్ఞానధనమును, సారస్వమును, చరిత్రను, తత్త్వశాస్త్రమును రక్షించి పోషించు టత్యవసరము.

తమిళ విజ్ఞానాభివృద్ధి

ప్రాచీన తమిళవిజ్ఞానమునకు ఈ విశ్వవిద్యాలయము కేంద్రముగా నుండుననియు, తమిళ వాఙ్మయపరిశోధనకును, నాగరికతా పరిశోధనకును ఈ విశ్వవిద్యాలయము ప్రత్యేక ప్రాముఖ్య మొసంగుననియు విశ్వవిద్యాలయ స్థాపనసమయమున కొప్ప ఆశలు పెట్టుకొనియుంటిమి. ఈ ఆశ వెర వేరలేదని నిష్కపటముగా నేను చెప్పవలసియున్నది. ఈ విశ్వవిద్యాలయముగూడ యితర ప్రాంతవిశ్వవిద్యాలయముల మార్గము ననుసరించినది. గొప్ప విశ్వవిద్యాలయములన్నియు యేదో ఒకశాఖలో విజ్ఞానమును పెంపొందించి కీర్తి గాంచినవి. తమిళదేశములో, ఒకానొక తమిళమహాశయుని దౌదార్యముచే నెలకొల్పబడిన ఈ విశ్వవిద్యాలయము తమిళవిజ్ఞానమును రక్షించునని తలచుట సహజమేకదా? ప్రాచీన తమిళగ్రంథ పఠనమును యిటీవలనే నేను ప్రారంభించితిని. ఇతర భాషలయందలి అత్యుత్తమ గ్రంథములతో అన్నివిధముల అవి తులదూగునని నేను చెప్పగలను. అమూల్యమగు యిట్టి గ్రంథములను. ఆదివరకే చదవనందుకు నాకు అపరిమితమైన దుఃఖము కలిగెను. ఆంగ్లభాషాపఠనమువల్ల ప్రయోజనములేదని చెప్పుట నా ఉద్దేశ్యమెంతమాత్రమును కాదు. ఆంగ్లము అంతర్జాతీయ భాషయగు నవకాశముకలదు. కావున మన విద్యావిధానములో ఆంగ్లమునకొసంగుచున్న స్థానమును మందుగూడ ఇసంగగలసియున్నది. కాని మాతృభాషా పఠనమునకు అ ప్రధానస్థానము నొసంగరాదు.

భారతదేశము ఏకము, అవిభాజ్యము

బెంగాలు క్షామముపల్ల నేర్చుకొనవలసిన నీతి

డా॥ ముంజీగారి ప్రకటన

కలకత్తా, నవంబరు 30:— క్షామపరిస్థితులను చూచుటకు బెంగాలులో పర్యటనము గావించిన డా॥ బి. ఎస్. ముంజీగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కేంద్రమున బలీయమగు ప్రభుత్వముండుటచో భారతదేశము ఏకముగాను, అవిభాజ్యముగాను వుండవలిసుననియు, విషమస్థితి యేర్పడినప్పుడు శీఘ్రముగా చర్య గైకొనవలిసుననియు బెంగాలు క్షామము మనకు నీతి గరపినది. భారతదేశమును అనేకభాగములుగా విభజించుటవల్ల ముక్తి కలుగదని కూడ క్షామము నిరూపించినది.

బెంగాలునందలి నాల్గవవంతు ప్రజలు అనగా 1½ కోట్ల ప్రజలు క్షామబాధకు గురియైరను ఊహపై పునరుద్ధరణ కార్యములను పారంభింపవలసి యున్నది. ఇది చాలా గొప్ప పని. ఇందుకు 15 కోట్లరూపాయలు కావలెను. ఈ పనిని అనధికార సంస్థలు చేయజాలవు. ప్రభుత్వము వారే చేయవలసియున్నది. ఈద్రవ్యములో కొంతభాగమును కేంద్రప్రభుత్వమునుండి రాబట్టవలెను కొంత ద్రవ్యమును ఋణపత్రములమూలకముగా రాష్ట్రీయప్రభుత్వము సేకరింపవలెను. క్రొత్త పన్నులను విధింపరాదు. ప్రభుత్వముయెడల ప్రజలకు విశ్వాసము కలుగునట్లుచేయుట ప్రభుత్వమువారి ప్రథమకర్తవ్యమైయున్నది. పనర్మరు నంటనే నాయకులసభను సమావేశపరిచి, వారి సహాయముతో ప్రభుత్వమును పునర్నిర్మింపవలెను. ప్రజలకు విశ్వాసము లిగించుటకు మరియొకమార్గము లేదు.

బెంగాలుకు ఆహారమాత్రమే గాక, క్వినైనుగూడ కొరవడియున్నది. క్వినైను లభికపోవుటవల్ల చాలామంది మలేరియా వాతబడుచున్నారు.

గ్రామప్రజల దుస్థితి, నిస్సహాయతచూచినప్పుడు నాగుండె నీరయ్యెను. ఇట్టి స్థితి యేర్పడునని ప్రభుత్వమువారు ముందుగా యెందుకు తెలిసికొనజాలక పోయిరో దురూహ్యముగా నున్నది. హక్కు మంత్రి కర్దుగాని, నాజిముద్దీన్ మంత్రికర్దుగాని యిట్టి స్థితికి బాధ్యులని నేను చెప్పను. ముందు ఆహారస్థితి క్లిష్టమగునని స్పష్టముగా హక్కుగారు హెచ్చరిక చేసిరని వారికు తెలియుచున్నది. ఉద్దేశ్యపూర్వకముగా నిట్టి స్థితి కల్పింపబడెనని గూడ నేను నమ్మజాలను. కనుక వివిధ డిపార్టుమెంట్ల అధికారులు సకాలమున సంగతులు తెలుపకపోవుటవల్లనే ఈస్థితియేర్పడెనని తలపవలసివచ్చుచున్నది.

క్షామనివారణ సందర్భమున డా॥ శ్యాం ప్రసాదముఖర్జీ గారు చేసినసేవను ముంజీగారు ప్రశంసించుచున్నారు.

డా॥ ముంజీగారు క్షామపరిస్థితులను మాని నేడు బొంబాయికి బయలుదేరివెళ్లిరి.

సోమవారంనాడు 44 మరణములు

కలకత్తా, నవంబరు 30:— నిన్న కలకత్తా ఆసుపత్రులలో 44 మంది రు పేదలను రోగులు మరణించిరి. 74 మంది క్రొత్తవారు చేర్చుకొనబడిరి. 26 గురు ఆసుపత్రులను వదలివెళ్లిరి.

కలకత్తా నగరమున నవంబరు 28 తేదీతో గతమగు వారములో 1728 మంది అన్నికారణములవల్ల మరణించిరని కార్పొరేషనువారు ప్రకటించిరి. ఈ వారములో కలరావల్ల 25 మంది మశూచివల్ల 11 మరణించిరి. అంతకు పూర్వ వారములో 1700 మంది మరణించిరి.

ఏ. కే. ఫజులుల్ గారికి జబ్బు

కలకత్తా, నవంబరు 29:— మాజీ బెంగాలు ప్రధాని ఏ. కే. ఫజులుల్‌హక్ గారు కొన్ని రోజులనుండి తీవ్రజ్వరంతో బాధపడుచున్నారనిన్నీ వారి స్థితి కొంత ఆందోళన కలిగిస్తున్నదనిన్నీ వారికి చికిత్సచేస్తున్న వైద్యుల వార్తవల్ల తెలుస్తున్నది. నవం 30 తే హక్ గారి స్థితి మార్పులేకుండెను. హక్ గారు శ్రీ కవిరాజ్ రామచంద్ర మల్లిక్ గారికల్ల ఆయుర్వేద చికిత్స పొందుతున్నారు.

యం. ఏ. జిన్నాకు విందు

న్యూఢిల్లీ, నవంబరు 30:— విఖ్యాత పారిశ్రామికుడు సేఠ్ రామకృష్ణ డాల్మియాగారు తన భవనమందు యం. ఏ. జిన్నాగారి గౌరవార్థం యీరోజు సాయంత్రం విందు చేశారు. సర్ మహమ్మదు ఉస్మాన్, సర్ కెన్నెత్ పిగ్గెట్, సర్ బి. ఎన్. రావు, సర్ జేమ్స్ జయతిలక వైస్రాయ్ కమీషనరు దంపతులు మున్నగు ప్రముఖులు హాజరైరి.

సర్ రామస్వామి మొదల్యారుకు కానుక

చెన్నపురి, నవంబరు 30:— సర్ ఏ. రామస్వామిమొదల్యారుగారికి వారి మిత్రులు సహచరులు జ్ఞాపకార్థం ఒక కానుకను చెప్పు సాయంత్రం యివ్వనున్నారు. ఇన్‌స్టిట్యూట్సులో సమర్పిస్తారని తెలుస్తున్నది.

లెబనాన్ స్వరాజ్య స్థిరీకరణమార్గం

త్వరలోనమూలోచింపబడునని ప్రధాని ప్రకటన

బీరుట్, నవంబరు 29:— అచిరకాలంలో లెబనాన్ ఫ్రాన్సులు సంప్రదింపులు పునః ఆరంభించగల పని లెబనాన్ ప్రధాని నేడు ప్రకటించాడు. ఫ్రెంచి ధర్మకర్తృత్వం పైదొలగి, లెబనాన్ సంపూర్ణ స్వాతంత్ర్యసిద్ధిని పొందేవిషయం సంప్రదింపులలో చర్చనరాగల దని ప్రధాని వెల్లడిజేశాడు.

జాతీయ విద్రోహులకు బెదరింపు

నవంబర్ 8 వ తేదీన లెబనాన్ రాజ్యాంగ ప్రజాళికలో లెబనాన్ పార్లమెంటు చేసినమార్పు రద్దుగాలేదని ప్రధాని స్పష్టీకరించినాడు. జనరల్ కాట్రూవచ్చి నామరస్యమార్గం అనుసరించాడు. గనుక లెబనానకు ఫ్రాన్సుకు తగాదాలేకుండా పోయిందట.

లెబనాన్ వాసులలో విభేదములను కల్పింపనెంచినవారిపై ప్రభుత్వం తీవ్రమగు చర్యలను తీసుకుంటుందని లెబనాన్ ప్రధాని హెచ్చరించాడు. లెబనాన్‌లో జాతీయ భావాన్ని ప్రోత్సహించిన పత్రికా విలేఖరులందరికీ ఆయన తనకృతజ్ఞతను వెల్లడించాడు.

రేపు లెబనాన్ శాసనసభలో ప్రతిష్టంభన వృత్తాంత మంతా ప్రధాని తెలియజేస్తాడు.

లెబనానుకు తిరిగి కాట్రూరాక

బీరుట్, నవంబరు 28:— జనరల్ కాట్రూ తిరిగి డిసెంబర్ అయిదవ తేదీన లెబనానుకు వస్తాడని తెలుస్తున్నది. ఆల్జీర్స్ వెళ్ళి అక్కడ ఫ్రెంచి విమోచన సంఘానికి లెబనాన్ పరిస్థితిని తెలియజేసి తిరిగివస్తాడట.

"చేసినతప్పును దిద్దుకోవలసిందేగదా!"

ఆల్జీర్స్, నవంబరు 30:— చేసినతప్పును దిద్దుకోడానికి ఫ్రాన్సు వెనుకాడదని, హక్కులకు భంగంకలిగితే వాటిని పునఃస్థాపన జేయడానికి ప్రయత్నించడం ఫ్రాన్సు పైజమనీ జనరల్ కాట్రూ ఇక్కడికి తిరిగివచ్చి నేడు లెబనాను పరిస్థితిపై ప్రసంగిస్తూ పత్రికాప్రతినిధులతో అన్నాడు.

లండను, నవంబరు 30:— ఈబిల్లు, ఇరాకుల హోదాను లెబనాను కనిచ్చివేస్తే, లెబనాన్ సంతృప్తిపొందగలదనీ, ఆ ప్రాంతంలో మిత్రమండలి స్థితి అతిభద్రంగా వుంచుకొనవలసిన అవశ్యకతున్నదని 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక వ్యాఖ్యానించింది.

అమెరికా బ్రిటనుల వైఖరిలో వింత మార్పు

'న్యూస్ క్రానికల్'లో వ్యాఖ్య

లండన్, నవంబర్ 29:— 1941 లో సిరియా లెబనాన్‌ల సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఫ్రాన్సు వాగ్దానంజేసినపుడు, జాతిసమితి ధర్మకర్తృత్వం వుండగా ఇతరుల సలహా సంప్రదింపులు లేకుండా ఫ్రాన్సు స్వేచ్ఛతో సంపూర్ణస్వాతంత్ర్యాన్ని ఎలా వాగ్దానం చేయగలదు? అని అమెరికా ప్రశ్నించిందనీ, బ్రిటనుకూడ అప్పట్లో ఆమెరికా వైఖరిని బలపరచినదనీ న్యూస్ క్రానికల్ ప్రత్యేక విలేఖరి ఈ వారం వెల్లడిజేసినట్లు "హిందూ" ప్రత్యేక విలేఖరి తెలియజేసినాడు. ఆనాడు అటువంటి వైఖరి నవలంబించిన అమెరికా బ్రిటనులు నేడు ఫ్రెంచివారి మందకోడిచర్యను నిందించడం ఆశ్చర్యకరమే నని ఆవిలేఖరి అభిప్రాయం.

కెయిరోనుండి అంతగా లెబనాన్ గొడవను పెంచిపెంచి లోకానికి వెల్లడి చేయడం, నహస్‌పాషా ఆక్రోశం అతడికి గిట్టలేదు.

చర్చిలు ప్రధానికి 69 ఏండ్లు

లండను, నవంబరు 30:— చర్చిలు ప్రధాని యీరాటికి 69 యేండ్లు కావచ్చెను. వారిని అభినందిస్తూ లేఖలు, తంతివార్తలు కానుకలు ప్రపంచం అన్ని ప్రాంతాలనుండి నేం 10 డౌనింగు వీధిని నిన్న ఉదయంనుండి అతివిశేషముగా అందుచున్నవి.

చిలీ రష్యాలమధ్య సంబంధాలు

సాంటియాగో, నవంబరు 29:— చిలీ రష్యాలమధ్య రాజ్యాంగ వాణిజ్య సంబంధాలు ఏర్పాటు విషయమై ప్రశ్నించగ మంత్రివర్గ ఉన్నత ఉద్యోగి ఒకడు అవిషయమున రెండువారాలలో సమాచారం వెలువడగలదని చెప్పెను.

బాంబులకు గురియైన బర్లిన్ వాసుల అగచాట్లు

స్టాక్‌హోము, నవంబరు 29:— బాంబు దెబ్బలకు గురియై సర్వస్వము నష్టపడిన వేలకొలది బర్లిన్ వాసులు బర్లిన్ వీధులలో దెయ్యట్లి ఆదరవులేక తిరుగుచున్నారని స్టాక్‌హోము పత్రికకు సమాచారం తెలిసెను. కొన్నిచోట్ల వంటశాలలు స్థాపించి రాత్రిం బవళ్లు రొట్టెకూరలు పంచుచున్నారు. దెబ్బతప్పించుకొన్న హోటళ్లు మనిషికి ఒక ప్లేటు మాత్రమే అమ్మాలని ఉత్తరవు గావింపబడెను. ఇండ్లు గోల్పోయినవారందరికి సినిమాలలో ఉచితముగా ప్రవేశ మొసగవలెనని కోరబడెను.

నాజీల వ్యవస్థ కూలుచున్నది

త్వరలో విజయమని నిశ్చయం

వెస్టుమినిస్టరు, నవంబరు 30:— కామన్సులో జరిగిన చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు ఉత్పత్తిశాఖమంత్రియగు కెప్టెను ఆలివర్ లిటిల్‌టన్ గారిట్లు చెప్పిరి:—

యుద్ధానంతర సమస్యలకు ప్రాముఖ్య మొసంగుచుండుటవల్ల విజయము కలుగనున్నదనువిశ్వాసముతో బ్రిటిషుప్రజ లున్నారని యర్థ మగుచున్నది. ఎంతి త్వరలో విజయము కలుగునో జోస్యము చెప్పబూనుట నిరుపయోగము, అనుచితము నైయున్నది. నాజీలవ్యవస్థయొక్క బునాదులు కదలుచున్నవనిమాత్రము మన మెరుంగుదుము. వారు నిర్మించిన భవనమునందు పగుళ్లు కనబడుచున్నవి. త్వరలో వారివ్యవస్థ నేలమట్టమగుననుట నిశ్చయము.

వెనుకబడిన జాతుల యభివృద్ధి

ఆస్ట్రేలియా ధర్మకర్తృత్వంలో అట్లాంటిక్ ప్రణాళిక

సిడ్నీ, నవంబరు 30:— పసిఫిక్ రంగంలో నివసించే వెనుకబడిపున్న జాతుల కన్నిటికి ఆస్ట్రేలియా ధర్మకర్త కావలెననీ, అట్లాంటిక్ ప్రణాళికను వారికి అనువర్తింపజేసి వారిస్థితిని అభివృద్ధి పరచవలెననీ మెల్బోర్న్ నగరంలో సమావేశమైన క్రైస్తవ మతగురువుల సభలో తీర్మానించారు.

పశ్చిమ జర్మనీపై విమానదాడి మిత్ర

లండన్, నవంబరు 30:— అమెరికను బ్రిటిషు విమానాలు ఈ దినం పశ్చిమ జర్మనీలో లక్ష్యాలపై దాడిగావించెను.

సర్ మెనెజ్జి దాదాభాయి ఆరోగ్యం

నాగపూరు, నవంబరు 30:— నిన్నటిరోజున జబ్బుపడిన సర్ మెనెజ్జి దాదాభాయిగారి ఆరోగ్యం బాగా అభివృద్ధి గాంచుచున్నది.

శాస్త్రపారిశ్రామిక పరిశోధనబోర్డు సభ

బెంగుళూరు, నవంబరు 30:— శాస్త్రపరిశ్రామిక పరిశోధనబోర్డు సభ ఇండియా వాణిజ్యశాఖ్యుడు సర్ అజిజుల్ హక్ గారి అధ్యక్షతను యీదినంకూడా సాగెను. కొన్నిగంటలసేపు చర్చ జరిగినమీదట సభ మరుసటిరోజువరకు వాయిదా వేయబడెను. మైసూరు దివాన్ యస్. మాధవరావుగారుకూడా నేటిసభకు హాజరైరి.

జపాను బేషరతుగ లొంగాలి

మిత్రరాజ్యనాయకుల ప్రకటన

కైరో, డిశంబరు 1:— మిత్రశిబిరాలయమునుండి యీ దిగువ ప్రకటన చేయబడెను:—

అధ్యక్షుడు రూజవెల్టు, ఛాంగైషేకు సేనాని, చర్చిలుప్రధాని ఉ. ఆఫ్రికాయందు సమావేశమయి ప్రారంభించిన సంప్రదింపులు ముగింపబడినవి. ఈ సమావేశమునకు వారివారి సైనికరాజకీయ నావిక సలహాదారులు గూడ వచ్చిరి. వీరు జపానుపై వివిధప్రాంతములపై సాగించవలసిన యుద్ధకార్యక్రమంగూర్చి ఏకీభవించిరి. శత్రువులపై యీవరకే మిత్రసేనల ఒత్తిడి చాల అధికం చేయబడెను. దాని నింకను హెచ్చించుటకు మేర్పాటులు చేసిరి. జపానుమొక్కదు రాక్రమణను నిరోధించుటకుమాత్రమే యీ మూడురాజ్యములును యీ సంగ్రామమును సాగించుచున్నవి. కాని వీనిలో ఎవ్వరికిని అన్యరాజ్యక్రమశాంతు యేయాత్రులేదు. 1

జీతాలివ్వడంలేదని డైరెక్టరుకు విజ్ఞప్తి

ఉపాధ్యాయులచర్య క్రమశిక్షణకు విరుద్ధం

కర్నూలు మునిసిపలుస్కూలు ఉపాధ్యాయులకు కమిషనరునోటీసు

కర్నూలు, నవంబరు 26:— కర్నూలు మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయసంఘమువారు గత జూలై నెల 1 వ తేదీన తమకు జీతములు సక్రమముగా అందుట లేదనియు, మూడు నెలలకు ఒకసారి జీతములు యిచ్చుచున్నందువల్ల తాము కష్టములు పడుచున్నట్లు ఆ తీర్మానములు గావించుచు తీర్మానములను డైరక్టరు ఆఫ్ పబ్లిక్ యిన్‌స్ట్రక్షన్‌కు పంపియుండిరి. యీ సందర్భములో సంఘ కార్యదర్శి యగు శ్రీ యస్. వెంకటేశ్వర్లుగారిని కొద్దిరోజులు సస్పెండుచేసి యుండిరి.

యిప్పుడు మున్సిపల్ కమీషనరుగారగు శ్రీ సైదరెడ్డిగారు జూలై ఒకటోతేదీ మీటింగులో పాల్గొన్న ఉపాధ్యాయులందరికి నోటీసు లిచ్చిరి. నాటిదినం ఉపాధ్యాయులందరు చేరి విద్యావిషయములగాక ఇతర వాటినిగురించి తీర్మానములు గావించి అధికారులను కమీషనరును తమ యిష్టానుసారం లొంగతీయుటకు ప్రయత్నించిరనియు, అధికారులు మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయులకు యితర మున్సిపల్ నౌకర్లకు జీతాలు విషయములో తేడాలు చూపించుచున్నారని నింద మోపు బడినదనియు, పై తీర్మానములను కమీషనరుద్వారా పంపుటకు బదులు నేరుగా అధికారులకు పంపి క్రమశిక్షణకు భంగము కలిగించిరనియు, అందువల్ల క్రమశిక్షణకు విరుద్ధముగా ప్రవర్తించినందులకు తమ సంజాయిషిని 7 రోజులలో తెలుపవలసినదని పదరు పాఠశాల ఉపాధ్యాయులందరికి నోటీసు జారీచేయబడినది.

జూలై 1 వ తేదీ జరిగిన మీటింగుకు 16 గురు ఉపాధ్యాయులు హాజరైయుండిరి.

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణి స్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES, Post Box No. 12210 Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

గంజాంజిల్లాలో ఋణనివారణ ఏర్పాట్లు

సబ్‌కలెక్టరుగారి ప్రకటన

(మా విలేఖరులవద్దనుండి)

బరంపురం, నవంబరు 28:— గంజాంజిల్లా బరంపురం తాలూకాలోని గొలంత్రా ఫిర్కాలలో ఋణనివారణ ఏర్పాట్లు జానుగలేవని ఎస్. ఎస్. మిత్రా (ప్రస్తుతం ఆఫ్ ఇండియా పాస్టోరేట్‌గా రూపొందిన స్టేటుమెంటు తప్పు అంటూ సబ్‌కలక్టరుగారు యీ క్రింది ప్రెస్‌నోటు జారీ చేసిరి:— హరిజనులకు ఉచితభోజనశాలా ప్రారంభము అయ్యే దాకా రిలీఫ్ ఏమీయొసంగలేదనుమాట నిజమే కోసల్ ఏరియాలోని వారికంటె వీరు బాగానేఉండుట, ఋణకారణముగా చావులు రిపోర్టు కాకుండుటయు దీనికి కారణములై యున్నవి. ఈ తాలూకా అంతటిలోను గొలంత్రాఫిర్కా చాలా ధనవంతమైనది. పంటలకు లోటులేదు. కోతలు అప్పుడే ప్రారంభం కావచ్చినవి. గనుక కొలదిరోజులలోనే చేతినిండా కూలీ అందరికి లభించగలదు.

బియ్యం అమ్మకం ఏర్పాటులు

బరంపురం టౌన్‌లోతప్ప మరెచ్చట బియ్యాన్ని ప్రభుత్వంవారు అమ్మించుటలేదని మిత్రాగారంటున్నారు. ఇది సత్యంకాదు. కోస్తాప్రాంతములలో రేషను దూరస్థలములలో 5 అమ్మకపు డిపోలు ఏర్పరచబడినవి. బరంపురంవచ్చి బ్లాక్‌మార్కెట్‌లో బియ్యం కొనుక్కునే దుస్థితి వాళ్లకి పట్టిందనేమాట నిరాధారం. ఆ బ్లాక్‌మార్కెటు రేట్లెగా హెచ్చుకాదు.

"విశాలాంధ్రవాణి" దినపత్రిక

బరంపురం, నవంబరు 28:— గంజాంజిల్లా బరంపురంనుండి దాదాపు 8 సంవత్సరములై వారపత్రికగా వెడలుచున్న "విశాలాంధ్రవాణి" జనవరినుండి శ్రీ దేవరాజు వేంకటకృష్ణారావుగారి సంపాదకత్వమున దినపత్రికగా వెడలనైయున్నదని తెలియుచున్నది.

సంధ్యాల మునిసిపలు కౌన్సిలు ఎన్నికలు

సంధ్యాల, నవంబరు 25:— సంధ్యాల మునిసిపల్ కౌన్సిలు 10 వ వార్డు పురయెన్నికకు నామినేషనుల దాఖలు జేసియుండిన ఏడుగురు అభ్యర్థులలో శ్రీయుతులు పసుపులేటి హుశేనప్ప, పసుపుల సుబ్బాయుడు, సి మహబూబ్‌ఖాన్ గారు తమ నామినేషనుల ఉపసంహరించుకొనిరి. మిగిలిన నల్గురు, శ్రీయుతులు నూలం వెంగన్న, ముల్లా అల్లీసాహెబు, యిదుమా సాహెబు, మహబూబ్‌ఖాన్ షిరానిగార్లు పోటీజేయుచున్నారు. డిసెంబరు 13 వ తేదీ ఎన్నికలు జరుగునట్లుగా ప్రకటింపబడినది.

అమృతానంద జయంత్యుత్సవములు

విద్వద్గోష్ఠి: పండిత సత్కారాలు

తెనాలి, నవంబరు 28:— శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠ స్థాపనాచార్యులను శ్రీమదమృతానందనాథుల జయంత్యుత్సవములు నవంబరు 18 నుండి 26 వరకు జయప్రదముగ జరిగినవి. 18 వ తేదీన శ్రీ చుండూరి వేంకటరెడ్డిగారు తమ అమృతభాండారములో వృషోత్సర్జనము జరిపిరి. 19 నుండి 21వరకు శ్రీ పీఠభవనములో దేవపూజలు, తదంతముగా భాష్యప్రవచనములు, పురాణకాలక్షేపములు జరిగినవి. అమృతభాండారములో శ్రీ గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు, పోలవరపు రామచంద్రరావుగారు, ద్వారం వేంకటస్వామినాయుడుగారు గానసభలు జరిపిరి. బందరు వాస్తవ్యులు శ్రీ కేతవరపు రామకృష్ణశాస్త్రిగారు హరికథాకాలక్షేపము చేసిరి. 26 వ తేదీన శ్రీ చుండూరి వేంకటరెడ్డిగారు సుమారు పదివేలమందికి అన్నప్రదానము గావించిరి. 27 వ తేదీ పదమునకి లోక వాస్తవ్యులు శ్రీ సీతారామయోగిగారి శిష్యబృందముయొక్క యోగ విద్యాప్రదర్శనములును విజయనగర వాస్తవ్యులు తోలేటి వేంకటరెడ్డిగారి 'కన్యాకాపర మేళ్వరి' హరికథాకాలక్షేపమును జరిగినవి.

పండితపరిషత్తు సమావేశం

22 వ తేదీ ఉదయము పీఠభవనములో సమావేశమైన పండిత పరిషత్తునందు సంస్కృతమున స్వాగతోపన్యాసము గావించిన విద్వాన్ శ్రీయుత దంటు పార్థసారథిగారు పీఠోద్దేశమును గూర్చియు, సర్వతంత్ర స్వతంత్ర కళాశాలావశ్యకతనుగూర్చియు ప్రసంగించిరి. శ్రీ కాశీకృష్ణాచార్యులుగారు పరిపల్లె విశ్వనాథ శాస్త్రిగారు, వేమూరి రామబ్రహ్మశాస్త్రిగారు, బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఆయాసభల సభ్యత్వపీఠికను వలంకరించిరి. ఆంధ్రదేశమున బలుతావులుండి పండితప్రవరులును ఆంగ్లేయ విద్యాధికులును, దక్షిణదేశమునగల ఆంధ్రవైశ్య ప్రముఖులు పెక్కండ్రును సభలకు విచ్చేసిరి. పండితులు విద్యాధికులు, కవులు పలువురు రుపన్యసించిరి.

శ్రీ న్యాయవేదాంత స్థాపక, వేమూరి రామబ్రహ్మశాస్త్రిగారికి, గాయక సార్వభౌము పారుపల్లి రామకృష్ణయ్యగారికి శ్రీమతి కవితిలక కవితావిశారద కాంచనపల్లి కనకాంబగారు చెలియొక నూటపదాలు అమృతానందనాథ పారితోషికముగా సమర్పించిరి. కళాప్రపూర్ణ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి పుత్రికయగు శ్రీమతి కల్లూరి బాలాత్రిపుర సుందరమ్మగారికి 'కవయిత్రిమణి' యనే బిరుదము నిచ్చి సన్మానించిరి.

కృతిసమర్పణలు

ది 24-11-43 పండితరాజజన్మదినోత్సవ సందర్భమున జగన్నాథ పండితరాయలయొక్క ప్రశస్తినిగూర్చియు పండితరాజ వైద్యరాజ దంటు సుబ్బారావులవారి ప్రతిభావిశేషమునుగూర్చియు పెక్కు రుపన్యసించిరి. 6వ తేదీ శ్రీనివాసశర్మగారు తమచే రచింపబడిన "సరుభక్తి" అను నామాంకితముగ శ్రీ తులసీదాస చరిత్రోత్తరకాండమును శ్రీ అవధానులవారి కంకిత మొర్పిరి. కొల్లాపుర వాస్తవ్యులు వాజపేయయాజుల రామసుబ్బారాయుడుగారు 'శ్రీ పండితరాజ దంటు సుబ్బారావులవారి జీవితతత్త్వ'మను కృతిని శ్రీ చుండూరి వేంకటరెడ్డిగారికి కృతి సమర్పణము గావించిరి. విద్వాన్ దేవరకొండ చిన్నికృష్ణశర్మగారు 'శ్రీ సచ్చిదానంద నాథలీలావిలాస'మను పేర శ్రీ సుబ్బారావులవారి జీవితచరిత్రము రచించి శ్రీ సీతాధిదైవతమను వేంకటేశున కంకితము గావించిరి.

సన్మానాలు

విద్వత్కవిచక్రవర్తి ఫల్యా ఉమామహేశ్వరశాస్త్రిగారి ధర్మప్రచారమునకు సంతసించి శ్రీ రెడ్డిగారు రెండునూట పదార్లను సమర్పించి సత్కరించిరి. సర్వతంత్ర స్వతంత్ర కళాశాలాంగమును గొడవర్రు గ్రామనివాసుల మనందలి విద్యార్థులు విద్యాప్రదర్శనమునకు మెచ్చి శ్రీ అయ్యంకి వేంకటరమణశాస్త్రులు గారు, కర్నూలు మునిసిపల్ మేనేజరు కొర్ల శేషయ్యపంతులుగారును వారికి బహుమతులనిచ్చిరి. గుగుటపలము బ్రాహ్మణధర్మముగా వేతన మేమియు స్వీకరించక నిదాధ్యాపనముగావించు బ్రహ్మశ్రీ అక్కిళ్ల నరసావధానులుగారికి శ్రీమతి కనకాంబగారు రజతమయమైన సంధ్యావందన పాత్రలను బహూకరించిరి.

స్వతంత్ర స్వతంత్ర కళాశాల

పై కళాశాల స్థాపన సందర్భమున శ్రీ వేంకటరెడ్డిగారు లక్ష రూప్యములను దాము వెచ్చింపదలచితిమనియు, దేశమందలి విద్యాధికులు, లక్ష్మీపుత్రులు, ప్రజలు నీ యుద్యమమునకు శక్తి వంచనము లేకుండ సర్వవిధముల సాయపడి సర్వశాస్త్రములను కళలను ఉద్ధరింపవలెననియు నుపన్యసించిరి. మున్ముందు కార్యనిర్వాహకవర్గము విద్యాపరిషత్తులను దనువారి సహాయమున సమకూర్చబడుననియు, బ్రస్తుత మల్పారంభముగా వ్యాకరణాలంకార శాస్త్రములకు బ్రహ్మశ్రీ వైయాకరణభూషణ తాడేపల్లి సాంబమూర్తి శాస్త్రిగారిని తర్కవేదాంతములకు బ్రహ్మశ్రీ సుద్దులపల్లి మాణిక్యశాస్త్రిగారిని నియమించితిమనియు, నచిరకాలమునసే విద్యాప్రణాళిక విషయమున బండితలోకమునను బడసి సర్వాంగ సుందరముగ కళాశాల స్థాపింపబడుననియు శ్రీనివాసశర్మగారు చెప్పిరి.

వెనుకొండ తాలూకాలో కలరా

(మా విలేఖరుల వద్దనుండి)

వెనుకొండ, నవంబరు 29:— ఈ తాలూకాలో కలరా, రొద్దం, పెద్దమణుమూరు, చిన్నమణుమూరు, వెంకటగిరిపాళ్యం, బ్రహ్మసముద్రం, మలకల చెర్వు, గోనాపురం గ్రామములలో వ్యాపించియున్నది.

రొద్దంలోను, పెద్దమణుమూరు గ్రామములలోను కొంత తగ్గుదలసూచనలు కలుగుచున్నవి. ఇతర గ్రామములలో ఇనాకులేమన్లు చేయబడుచున్నవి. ఈ ఫీర్కాకుచేరిన గోనాపురం గ్రామమున హరిజనులకు యిప్పటి వరకు 7 మందికి తగిలి 5 మంది చనిపోయిరి. గ్రామముచాలా మురికిగా నున్నందువల్ల జాడ్యము త్వరలో తగ్గుదలసూచనలు కన్పించవని హెల్తు డిపార్టుమెంటువారు చెప్పుచున్నారు. ఐదవ తేదీనుచర్య గైకొనబడుచున్నది. ఈ యారియందు 4, 5, దినములుగా కలరా నిలిచియున్నది. చుట్టు గ్రామములలో కలరా యున్నందువల్ల పొలాలు పెరుగు వచ్చుటలేదు.

నుదనవల్లి

నవంబరు 27:— ఇచ్చట రేటు పేయర్ల సంఘం నెలకొల్పుటకు శ్రీ ఆర్. నరసింహరెడ్డి, జె. ఎం. దేవప్రహాయంగారు అగ్రసైస్గ నియమింపబడిరి. మదనపల్లిలో కలరా వ్యాధి తగ్గిపోవుచున్నది. ఇచ్చటికి సుమారు 7 మేల నుండి ఇనాకులేమను చేయబడిరి.

బళ్లారి

నవంబరు 28:— నవంబరు 26 వ తేదీ రాత్రి కుడ్లిగి సబ్‌మేజిస్ట్రేటైన టి. శ్రీనివాసాచారిగారి తండ్రి, వృద్ధుడయిన ఓబలాచారి (80)గారు, సత్యనారాయణపేటలో ఆసుపత్రి దర్శనమడచి పోవుచుండగా, రాత్రి వారి కనబడక, పడి గాయములు తగిలి మరణించెనని, నిన్న పోలీసువారు జరిపిన శవపంచాయతిలో చెప్పబడెను.

హొసపేట

నవంబరు 28:— ఇచ్చట మునిసిపల్ మీషనరుగా వుండు శ్రీ ఆర్. లక్ష్మీపతిగారిని అనంతపురము మునిసిపాలిటీకి బదిలీ చేసియుండు సందర్భమున మునిసిపల్ నౌకరులు వారికి మొన్నటిదినము లేనీటి విందొసంగి వీడ్కోలొసంగిరి.

నిజాంపట్నం

నవంబరు 29:— గ్రామ ఆర్య వైశ్య సేవాసంఘమువారు కార్తీకమాసము నెలరోజులు రోజుకు నూర్గురుచొప్పున బీదలకు అన్నదానము చేయుచున్నారు. శ్రీ కొల్లిపర పశుపతిగిరిపతిరావుగారు యీ విషయం లో మెచ్చదగ శ్రద్ధగ పనిచేయుచున్నారు.

నర్సాపురం

నవంబరు 28:— స్థానిక వర్తకులు తెల్ల కాగితం లైసెన్సు లేకుండా అమ్ముకున్నారనే అనుమానంతో తహసీల్దారుగారు సాయంకాలం బజారులోని చైనీస్ షాపులను తనిఖీచేసిరి. 'ఇరవురు వర్తకుల కొట్లలోవున్న తెల్ల కాగితమును పట్టుకొని సీలు చేసిరి.

ధర్మవరం

నవంబరు 29 — మొన్నటిదినము శ్రీ కొట్టి శంకరరావుగారి యధ్యక్షతక్రింద జరిగిన పౌర సమావేశమున నీయూరు అంబుమహోత్సవ శాఖా సంఘము స్థాపింపబడినది. దీనికి శ్రీ అక్కిపెద్ది రామశేషయ్యగారి అధ్యక్షతనును, శ్రీ బందుమూరి రామచంద్రయ్య శ్రేష్ఠిగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

కడప

నవంబరు 24:— వంటనెరుకుల ధర కంట్రోలు రేటు 100-కి 50% అధికారులు అక్కడ చేసియున్నను, యీ పట్టణములో వంటనెరుకులు చిక్కుట చాల కష్టముగా నున్నది:—

ఈ వారము రేమనింగు డిపోలు ద్వారా ప్రజలకు విక్రయించిన బియ్యము చాల అసంతృప్తికరముగా యున్నవి. ధరలో గంచము హెచ్చుచేసియు తృప్తికరమైన బియ్యము లభించుటలేదు.—

చోడవరం

నవంబరు 29:— విశాఖపట్టణ జిల్లా సమాజంవారినే నియమింపబడిన శ్రీ పరమానందస్వామి జీ గారు, శ్రీ రెడ్డిపల్లి సత్యనారాయణగారు 18 వ తేదీని చోడవరంలో కరవు నివారణ కేంద్రమును స్థాపనచేసి దినం 1 కి నూరు మందికైగా అన్నము పెట్టుచున్నారు. ఇందుకుగా 622/- లు విరాళములు వర్తకులు మొదలగు వారొసగిరి.

ఈ సంఘమునకు శ్రీ వంకాయల త్రివిక్రమశ్రేష్ఠిగారు అధ్యక్షులగను శ్రీ వంకాయల రామారావుగారు కార్యదర్శిగాను మరి కొందరు ప్రముఖులు కార్యకర్తలుగను ఎన్నుకొనబడిరి.

మదరాసు రేడియో

(2-12-1943 గురువారం)

(వి. యు. యం. 211 మీ.) ఉ. 7-40 తికార్డులు. 8-30నుండి 9-0. మ. 1-0 నుండి 1-30 యం. యస్. అనంతరామన్, యం యస్. గోపాలకృష్ణన్. 1-40 తికార్డులు. 2-10 యస్. ఆర్. వెంకటేశన్. 2-30 హైస్కూళ్లకై తెలుగులో ప్రసారం. 3 0 నుండి 3-30 తికార్డులు.

సాయం. 4-30 పిల్లలకై ప్రసారం. 5-0 తికార్డులు. 5-30 యస్. రాజేశ్వరరావు, 6-15 తికార్డులు. 6-45 తికార్డులు. 7-0 యస్. రాజేశ్వరరావు. 7-45 తమిళ ప్రసంగం. 8-0 రుక్మిణీ రాజగోపాల్. 8-30 లయచిత్రం. 8-45 రుక్మిణీ రాజగోపాలన్. 9-45 ఆంగ్లమున ప్రసంగం. 10-0 నుండి 10-30 యస్. ఆర్. వెంకటేశన్.

(87-34 మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(48.73 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(60.98 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 తెలుగులో యుద్ధవిమర్శ. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో వలె. 9-15 సంగీతం. 9-30 తికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, డిసెంబరు 1:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
కొత్తరకం మెషీన్‌పప్పు ఆఫీసురకం	75-2-0	76-0-0
" " కేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులది 1-కి చెక్కురకం	160-0-0	
ఎక్స్‌పెల్లర్ (Inclusive of sales tax) Rs.	161-0-0	165-0-0
తెలుంకాయనూనె 38 పౌనులు గలది 1-కి		స్టాకులేదు
అముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	210-0-0	
చక్కెర		
కొన్నూరు	46-2-0	48-9-6

స్వదేశీ మిల్లు నూలు

మదరాసు, డిసెంబరు 1:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	37-0-0
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	16-0-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదెరంగు	11-8-0
60 నెం (5పౌనులు) బూడిదెరంగు	21-10-0
80 నెం (5 పౌనులు)	30-9-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
40 కంబోడియా (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
40½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	15-12-0
40 నెం కామధేను (10 పౌ)	21-4-0
60 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	22-4-0
60 నెం యస్. కొత్తారి (1 వ రకం)	21-13-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	32-4-0
80 నెం.	31-0-0
100 నెం. పయనీరు "	స్టాకులేదు
" " ఇతర రకాలు	"
28 నెం (10 పౌ)	17-12-0
30 నెం "	18-6-0
32 నెం "	20-0-0

లోహపు మార్కెటు

మదరాసు, నవంబరు 30:— ఇనుము కమ్మిచీలలు "1" పౌను 1-కి రూ. 1-12-0, "2 3" పౌను 1-కి 1-8 0 "3 నుండి 6" పౌను 1కి రూ 1-2-0. ఇనుము కొయ్య మరచీలలు షిలింగు 1 కి రూ 6-8-0. దేతిపంపులు నెం. 2. రూ 36-0-0 ఇంగ్లీషు " ఇండియను రకము 28-0-0 గొట్టనూతులపంపులు 1¼" 1½" రూ 14-0-0 కుళాయిల ఇత్తడిమూతులు ½" రూ 2-8-0 ¾" రూ 3-0-0. యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు రూ. 40, 45 (హాంగ్రెడ్ వెయిటు) ఉక్కు యిరుసు కడ్డీలు రూ. 65-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు ¼" రూ 29 3/8" రూ 36. ½" రూ 35. ఉక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకుల కట్ట రూ 45. మలాము రేకు 26 బి. డబ్ల్యు. జి. రు 60-0-0, 24 బి డబ్ల్యు. జి. రు 45-0-0 22 బి. డబ్ల్యు. జి రూ 55-0-0. మలాము తీగెలు 16 నుండి 18 రు. 200-0-0 " " 20 నుండి 22 వరకు రు 350, 450 యం. యస్. అడ్డగడియములు మరలు 1 పౌ 3/8" రు 1-8. ½" పైన 1-2-0 ఇత్తడి సుంద్రనికడ్డీలు ¼" నుండి ½" రూ 2-14-0 యల్. బి. ½" పైగా రూ. 3-0-0

రోగానంతరము శీఘ్రమైన స్వస్థతకు

రోగమునందు ప్రమాదావస్థ దాటినతరువాత, సంపూర్ణారోగ్యమును పొందుటకు రోగికి చాలకాలము పట్టును. దినదినాభివృద్ధిగా పుష్టిని, ఆరోగ్యమును రోగి పొందవలసి యుండును.

ఆరోగ్యమును, బలమును తిరిగి చేకూర్చుటకు మంచి ఆహారము తప్పక అవసరము. రోగులు ఘనరూపము గానున్న ఆహారము తీసికొనలేక, తదితరమైన అనేక ఆహారములందుకూడ అయిష్టతను చూపునపుడు, డాక్టర్లు వారికి హార్లిక్సునిత్తురు. హార్లిక్సు ఎంతో తేలికయైన యాహారమనుటచే ఎట్టి సుకుమారమైన జీర్ణకోశమైనను సులభముగా జీర్ణించుకొనగలదు; అది ఎంతో రుచిగలదగుటచే ఎట్టి సున్నితమైన అకలిగల వారైనను, దానిని ఇష్టముతో నుపయోగింతురు. స్వతః అది పరిపూర్ణమైన ఆహారము. సరియైనట్టియు, హెచ్చుగా పుష్టికరమైనట్టియు, ఆహారము. నీరశించిన శరీరమునకు క్రొత్త కణజాలమును నిర్మించుటకును, నూతనశక్తి నిచ్చుటకును, తప్పనిసరిగా అవసరమగు పదార్థములను హార్లిక్సు కలిగియున్నది. మీ కెమిస్టునుగాని స్టోరులో గాని హార్లిక్సుకొరకు అడుగుడు.

హార్లిక్స్ ఆరోగ్యమును శీఘ్రముగా యథాస్థితికి తెచ్చును

H. 4145

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును దమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందురు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

ఎక్కడఉన్నారు సీత

డార్లింగ్ శకుంతలం?

మనుష్యుడు తన భోజన విషయంలో చూపినంత ఆసక్తి ఇతర విషయాలలో చూపడం చాలా అరుదు అనే సంగతి వారికి తెలుసు. అందువల్ల, వారు, కామధేను వనస్పతిని కనిపెట్టి నప్పటినుంచి, వంట చెయ్యడానికి మళ్లీ వంటయిళ్లలోకి వెళ్లారు. శ్రేష్ఠమయిన వంటసాధనంలో ఏ లక్షణాలు ఉండాలని వారి కోరికో అవన్నీ కామధేనులో వారికి లభిస్తవి. దీనిలో వాసనలేదు; పదార్థము ఉడకడానికి సరిగా కావలసిన వేడినిస్తుంది. అన్ని ఆహార పదార్థాల సహజ పరిమళాన్ని కాపాడుతుంది; ఈ విధంగా వంట చెయ్యడంలోని లలితను యిన కళను ప్రదర్శించడానికి తోడుపడుతుంది. ఇది పొదుపు కూడా-నేయికన్నా వెన్నకన్నా చౌక, అయినా, వాటి అంత మంచిది.

మంచి వంటవారు కోరేది

కామధేను వనస్పతి

తయారు చేయువారు:
మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూరు డాం దక్షిణ ఇండియా

KVK 4 TG

ఉద్రేకము వెంబడే నిస్సత్తువ



మానవచైతన్యాన్ని అధునికజీవితం అన్నివిధాలా ఉద్వేగపరచటంవల్ల మానవుడు తన శక్తిని దుర్వ్యయపరిచి చివరకు తన "నరాలమీద జీవించటం" మొదలు పెడతాడు. అటుపైన కలిగే విపత్తు డాక్టర్లకందరికీ సుపరిచితమైనదే: ఆకలి, శక్తి క్షీణించటమూ, ఇంద్రియవాంఛలు సన్నగిలటమూ, ఒక్కొక్కప్పుడు మానవుడు పూర్తిగా కూలిపోవటమూను.

త్వరలో మేలుకోండి!

మీరు మితంపాటించక మనలాగున్నట్లయితే మీ ఆరోగ్యం సంబంధంగా కలిగిన మయేదాకా ఉపేక్షించక నేడే అలంబిక్ వారి నెర్వితోన్ పుచ్చుకొనటం ప్రారంభించండి. ఈ అద్భుతమైన టానిక్కు మీ నరాలకు కొత్తజీవం చేకూర్చి మీకు నూతన శక్తినిస్తుంది. అధికమైన లాభంపొంద గలందులకు నెర్వితోను పుచ్చుకునే కాలంలో మీరు మీ వ్యాపకాలను చాలవరకు తగ్గించటం మంచిది.

Alembic నెర్వితోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ లిమిటెడ్, బరోడా.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసెంబరు 1 —		1-0 గం
పవరను 1-కి	(టోకు ధర)	58-2-0
పవరను 1-కి	(చిల్లర ధర)	58-4-0
పెట్లా బంగారు	(తులం)	77-4-0
గోల్డు మోహరు 1-కి		76 8-0
సీమ వెండి తులను 100-కి	(రెడి)	124 4-0
వెండి తులం 1-కి		1-4-0

ప్రకటన

మా ఆంధ్రదేశ, పవిత్రవార, భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు రాజమహేంద్రవరములో శ్రీ డి. ఎస్. మూర్తిగారిస్థానే శ్రీ వెంకటులు సుబ్రహ్మణ్యగారిని, విశాఖపట్నములో శ్రీ వైజాగ్ న్యూస్ ఏజన్సీవారిస్థానే శ్రీ మానాప్రగడ సూర్యనారాయణ గారిని, ఘోరాణిపేట, గూడూరులో శ్రీ సి. సుబ్బయ్యగారి స్థానే శ్రీ ఎస్. నరసింగ్ భాన్ సింగ్ గారిని మా న్యూస్ వెండర్లుగా 1-12-48 నుండి నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీవరతులకు వ్రాసుకొనుడు. The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85





కార్పొరేషను సభ

చెన్నపురి, డిసెంబరు 1.—

[illegible] తెలుపుతూ ప్రభుత్వమువారు పంపిన బిల్లును కార్పొరేషను [illegible] తెలుపుతూ ప్రజాభిప్రాయాన్ని గౌరవించి బిల్లు నపహరించుకోవలసిందిగ నోటీసిచ్చిన అత్యావసర తీర్మానాన్ని నిన్నటి కార్పొరేషను సామాన్య సమావేశంలో మేయరు డా॥ నియమతుల్లాగారు తోసివేశారు.

పి. ఎస్. భాష్యంచెట్టిగారు తీర్మానాన్ని ప్రతిపాదించటానికి అనుమతిగోరగా అత్యావసర తీర్మానాలు సభలోని అన్ని పక్షాల నాయకులు అంగీకరించవలసిన ఆచారమున్నదనీ, దీనికి విరోధియైన పక్ష నాయకుడు అంగీకరించలేదు. కాబట్టి తీర్మానం క్రమంగా లేదని మేయరు త్రోసివేశారు.

సామాన్య తీర్మానంగా తేదలచుకుంటే [illegible] కార్యక్రమం ముగిసిన వెంటనే ప్రతిపాదించవలానికి అక్షేపణ లేదని పలువురు తెలిపారు.

ప్రత్యేక సమావేశానికి ఆటంకం

ఎద్యుత్ నిషేధశాసనపు రద్దును ఉపసంహరించుకోవలెనని చర్చించుటకు ప్రత్యేక సమావేశమును పిలువవలసిందిగ పి. ఎస్. భాష్యంచెట్టిగారు 13 గురు సభ్యుల సంతకాలతో పంపిన తీర్మానము క్రమము తప్పినదని మేయరు త్రోసివేశారు.

శ్రీ రాజమున్నార్ చెట్టి (డిసెన్యూ) గారి సభ్యత్వము సభవారు పునరుద్ధరించిరి. కార్పొరేషనుసంస్థల యుద్ధప్రమాద సహాయ నిధులలో 100 కి 50 వంతులు ప్రభుత్వం భరించవలెనని దాపోదరం నాయుడుగారు ప్రతిపాదించగ ఎ. ఆర్. వి. ఆచారిగారు బలపరచినమీదట సభవారు తీర్మానించారు.

వినోదాలపన్ను నిబ్బంది, పరిపాలన కార్పొరేషనుపరం చెయ్యాలని తీర్మానం ఆమోదించటంతో కోరంచాలక సభ నుగించారు.

మీ వెంట్రుకలను కాపాడుటకు సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది... చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది అంటే అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆవిని చేస్తుంది... మరపురానిది. దాని అద్భుతమైన సువాసన— పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 8 సీసాలు రు. 2/13.

ఒట్టో డెల్ బహార్ (రిజిస్టర్డు)

అతి మనోహరమైన అత్తరు—అసాధారణపైనది, దానితో పోల్చదగినది యింకొకటి లేదు

[illegible] 1/8/- [illegible] 0-14-0

సోల్ ఏజెంట్లు:—

అంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. A

మద్యనిషేధ నిర్మూలనం

ఓటరులకవమానము

సి. రాజగోపాలాచారిగారి ఉపన్యాసం

మదరాసు, డిశంబరు 1:—

మదరాసు కార్మికులందరి బ్రహ్మాండమగు బహిరంగసభ, నగరములోని అనేక కార్మికుల సంఘములు, విద్యార్థులసంఘముల యాజమాన్యమున జరిగినపుడు సి. రాజగోపాలాచారిగారు ఉపన్యసించిరి. వి. చక్రయ్యచెట్టిగారు అధ్యక్షత వహించిరి. సభ రాబిన్సన్ పార్కులో నిన్న సాయంకాలంజరిగెను. ప్రజలంతా ప్రతికూలంగా నున్నందున, కార్మికులంతా వలదనుచున్నందున ప్రభుత్వంవారి క్రొత్తచట్టాన్ని ఉపసంహరించుకుంటా రనసంభవమని అధ్యక్షులు తెలిపిరి.

పి. ఆర్. కె. శర్మగారు పెద్ద తీర్మానాన్ని ప్రతిపాదించిరి. మద్యనిషేధచట్టాన్ని పార్టీల అనుమతిపై శాసన సభలో రద్దుచేయబడినది. కావున దాన్ని ప్రభుత్వంవారు తీసివేయరాదనియు, తీసివేయుట అన్యాయము జాతీయాభివృద్ధికి క్షీణనిరోధకరమనియు, అందుచే మద్యనిషేధచట్టాన్ని రద్దుచేయరాదనియు దాన్ని రద్దుచేసి వస్తు క్రయం పన్ను వసూలుచేయుట మోసమనియు, తీర్మానమునందు కలదు.

ఆర్. కిషెనుగారు మాట్లాడిన పిమ్మట కె. భాష్యంగారు ఉపన్యసించుచు, లక్షలాది ప్రజల మహజరొకటి ప్రభుత్వానికి అందజేయబడుననియు, మదరాసు లోనే యీ ప్రచారం జరుగుచున్న దనియు, నేలంలో పెద్ద సభ జరుగుచున్నదనియు చెప్పిరి.

సి. రాజగోపాలాచారిగారు అరవలు ఉపన్యసించుచు, ప్రభుత్వంవారు కల్లుపుశాలు తెరుచుటవలన క్రొత్త సంవత్సరం ప్రారంభంకాగానే వేలకొలది ప్రజలపటుంబాలు స్త్రీలు ప్రభుత్వాన్ని తిడతారనియు, యీ చర్యవలన గవర్నరుగారు పట్టతిరస్కారమును ప్రోత్సహించనున్నారనియు తెలిపిరి. ఈ నుంచి కార్యక్రమమునకై తాను నిష్టార్యంపడి అనేక వ్యాసాల పన్నులు విధింపగా ప్రభుత్వంవారి సుమారు 4 కోట్ల రాబడిని అనుభవించనున్నారు మంచి పాడిఅవునిస్తే, పెయ్యకు పాలు మైన పాలు మిగులకుండా పిండేస్తారు. ప్రభుత్వంవారు మద్యనిషేధం అవసరమైనదా జరుగుపలేకున్నచో, అందుకు తగిన ఆలోచన మాత్రం తనకిస్తే, జయప్రదంగా అమలు జరుపుతానని.

"అందుకై విధించిన పన్నువసూలు మానండా, సంస్కారాన్ని మూసివేసి తీసివేయుట మోసము చేయుట యగును. దీనిని మదరాసు ప్రజలు ఎన్నటికి మరువజాలరు. 1941 నవంబరులోనూ, నెల్లూరు, దక్షిణ ఆర్కాట్ 1942 మరికి రాష్ట్రమంతా మద్యనిషేధం అమలుజరుపు దలచితిని. లక్షలకొలది కల్లుబాలను పోషనంచేసే కల్లుదుకాణాలను తెరుచుటచే ప్రభుత్వంవారు నాసుండెలో విషబాణం గుచ్చినట్లుంది. ఒకే ఒక వ్యక్తి ప్రజాప్రతినిధి స్థిరీకరించిన శాసనమును రద్దుచేయుట రాష్ట్రప్రజాస్వామ్యకర్తగుణంతకు అవమానించుటయగును. ఆ జిల్లాలలో ప్రతి ఇంటినుండీ, ప్రతి పంచాయతీనుండి, ప్రజా సంస్థలనుండి ప్రభుత్వ చర్యకు నిరసనగా చాలి. కల్లుదుకాణాలు తెరవరాదని ప్రభుత్వంవారికి వ్రాయుటేగాక, గ్రామ చావడులలోను, గోపురములపైని, గోడ్లపైని వ్రాసి ఎమ్మతి తెలపాలని" రాజగోపాలాచారిగారు తెలిపిరి.

తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెను.

జార్జిటవునులో అగ్నిప్రమాదం

మదరాసు, డిశంబరు 1:—

ఈ దినం తేళుపజామున జార్జిటవునందు [illegible] పీథిలో మన్నడికి 50 గజముల సమీపమున ఒక యిల్లు నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయినది. పైకప్పుమీదనుండి [illegible] ఇండ్లకు ప్రాకలేదు. నిప్పు ఆర్పేపనివారు ఉద 6-30 నుండి 8-15 వరకు ఫైర్ ఇంజన్లతో మంటలు చల్లార్చిరి. ఈ ప్రమాదంవల్ల ఈ యిల్లో విశేషముగా ఆస్తినష్టం కలిగినదని తెలుస్తున్నది.

మేజర్ ఏ. ఆర్. మొదల్యారు

ఇండియాప్రభుత్వ సప్లయి సభ్యుడు మేజర్ ఏ. రామస్వామి మొదల్యారు గారు డిశంబరు 2 వ తేదీని చెన్నపురికివచ్చి మళ్లీ ఢిల్లీ డిశంబరు 6 వ తేదీని వెళ్తారు. 9 వ తేదీ సాయంత్రం వారు దక్షిణ ఇండియా వాణిజ్యసంఘ సభ్యులను కలుసుకొంటారు.

గంజాంజిల్లా కో ఆపరేటివ్ స్టోర్సు కాన్ఫరెన్సు

బరంపురం, నవంబరు 29:—

గంజాంజిల్లాలోని కో-ఆపరేటివ్ స్టోర్సుల యొక్క అధ్యక్ష, కార్యదర్శులసమావేశము నిన్నటిదినము బరంపురం కో ఆపరేటివ్ స్టోర్సువారి ఆహ్వానముమ్రింద శ్రీ ఉన్నవ రామలింగం పంతులుగారి అధ్యక్షతను జరిగెను. ఈ జిల్లాలోని 30 కో-ఆపరేటివ్ స్టోర్సులయొక్క ప్రతినిధులు యిందు పాల్గొనిరి.

పాంగ్రోనదీతీర సమరం

నదికి ఎగువగా బ్రిటిష్ సైన్య పురోగమనం

లండను, నవంబరు 30:—

బ్రిటిషు అష్టమసైన్యం పాంగ్రోనదికి ఉత్తరంగా మూడుమైళ్లు ముందుకుపోయి కూజాగ్రోగ్నా అను ప్రదేశాన్ని ఆక్రమించెను. లాన్సియానోకు ఇరు రస్తాలకూడలి. పేయి అడుసుల ఎత్తుగల పర్వతపంక్తియొకటి పోస్సాసీసియా నుచి రోనుగ్నోలి వరకు యీశాన్యంను చి నైరృతిగా విస్తరించి యున్నది. దానిని ఆక్రమించవలెనని బ్రిటిషు అష్టమసైన్యం ప్రయత్నిస్తోంది. పాంగ్రోది వెంట ఎగువకు 12 మైళ్ళదూరము బ్రిటిషు సేన ఆ నదిని దాటుటకు వీలుగా ఆనదీతీరమును ఆక్రమించుకొన్నది. ఆ నదీతీరమున దాటి 4 మైళ్లు ముందుకు బ్రిటిషు సేన పురోగమించెను. ఆర్పివద్దకూడా బ్రిటిషు సేన నదిని దాటింది. కాని ఆర్పిలో సంబంధం ఇంకా దొరకనున్న బ్రిటిషు సేనకలుగలేదు. నదికి దిగువను ఎగువను ఉన్న బ్రిటిషుసేనల మధ్య 2 మైళ్లదూరం ఉన్నది. ఆర్పివద్ద నదినిదాటిన బ్రిటిషుసేన ముందుకు పాగిపోలేదు.

జర్మనుల క్రొత్త ఆగ్నేయాస్త్రములు

బ్రిటిష్ సేన పట్టుకోవలెనని ప్రయత్నించుచుండిన పర్వతపంక్తికి వెనుకవైపుర ఒక రస్తాన్నున్నది. ఆ రస్తాను బ్రిటిషుసేన ఆక్రమించకుండా నిరోధించుటకై జర్మనుల తీవ్రంగా పోరాడుతున్నారు. జ్వాలలను విడిచిపెట్టుచున్నారు. ఈ ఆగ్నేయాస్త్రములు క్రొత్తరకముగా ఉన్నాయి ఇదివరకే బ్రిటిషు సేన పాగిస్తుచున్న దాడిలో భారతీయ సైన్యం చేరి పోరాడుచున్నది.

జర్మన సేనలు వెనుకకు పోకతప్పదు

పాంగ్రోనదిని దాటిన బ్రిటిష్ సేన జర్మన సైన్యమును ఇరువైపుల అవరించి పార్శ్వవ్యూహం సాగిస్తోంది. అందువల్ల అచటి జర్మనుసప్లయిమార్గాలకు దిగ్బంధనం ఏర్పడుతుంది. అప్పుడు అచటి జర్మనుసేనలు అక్కడనుండి వెనుకకు తొలగిపోవలసివచ్చును. ఆర్పివద్ద ఒక రస్తావున్నది. బ్రిటిషుసేన మరికే అడ్డగించి భేదించియుండగలదు. పరోకరస్తా అచటి జర్మనులకు అందుబాటులో లేదు. కాసిల్ డిఫెనాంటా గ్రామంమీదకు బ్రిటిషుసేన పోతున్నది. ఇది అడ్రియాటికుకు కోస్తానుంచి 8½ మైళ్ల దూరంలో లోతట్టుగా ఉన్నది. పాంగ్రోనదినుంచి 5 మైళ్ల దూరంలోవున్నది. ఆర్పికి ఉత్తరంగా 7 మైళ్లు ఇంకా లోతట్టుగా పరోకచోట బ్రిటిషుసేన పాంగ్రోనదిదాటి వెళ్ళి, ఒకపార్శ్వంగా జర్మను సైనికశ్రేణిని అవరిస్తోంది. జర్మనులు తమ బలమంతా వినియోగించి యుద్ధం పోరాడుచున్నారు.

ఆదివారం రాత్రి బ్రిటిషు సేన చాలా భీకరంగా ఫిరంగులను కాల్చి కొంచెం ముందంజవేసింది. మిత్రయానాలు కూడా ముందుగావెళ్లి శత్రుస్థానముల మీద తీవ్రంగా బాంబులు వేసి జర్మను సేనను చాలా నష్టపరచెను.

అమెరికను పంచమసైన్య పురోగమనం

అమెరికను పంచమసైన్యం వెనుక్రోగ్నా ఉత్తరంగా ఒక మైలు ముందుకు పోయి కాసిలో నూవోలో అను ముఖ్యమైన పట్టణం ఆక్రమించెను. ఇచట జర్మనులతో చాలా తీవ్రపోరాటం జరిగింది.

బ్రిటిషుసైన్యం ఆక్రమించిన క్రొత్త ఊళ్లు

(1) కాంటామారియా (2) రోమాగ్నోలి (3) ఫోసాసీసియా (4) మోజాగ్రోగ్నా అను ఊళ్లను బ్రిటిషుసేన ఆక్రమించుటవల్ల పాంగ్రోనది పొడుగునను బ్రిటిషుసేనల వాటిన రేవులన్నియు ఏకశ్రేణిగా కలిసినవి.

మోజాగ్రోగ్నా అనేది పాంగ్రోనదికి ఉత్తరంగా 3 మైళ్లలో ఉన్నది. లాన్సియానో అను ముఖ్యమైన పట్టణానికి ఇచట నుండి రస్తాలు పోవుచున్నవి.

కాంటామారియా అనే ఊరు మోజాగ్రాగ్నాకు తూర్పుగా అరమైలులో ఉంది. రోమాగ్నోలి అనే ఊరు మోజాగ్రాగ్నాకు నైరృతిగా ఒక మైలుదూరంలో ఉంది.

ఫోసాసీసియా అను ఊరు కాంటామారియాకు యీశాన్యంగా 2½ మైళ్లలో ఉంది

పాంగ్రోనదితో జంటగాపోయే రస్తా మీద యీ నాలుగు ఊళ్లూ కలవు.

ఆర్పివద్దకూడా బ్రిటిషు సేన పాంగ్రోనదిని దాటుటవల్ల పాంగ్రోనది ఉత్తరతీరమంతా శత్రుశేషం లేకుండా ఖాళీచేసినట్లగును.

బ్రిటిష్ సేనయున్నూ న్యూజిలాండు సేనయున్నూ సవర్ధంగా పోరాడి ముందంజ వేస్తున్నాయి.

విమానచట్టం

తూర్పు మధ్యధరా సముద్రంలో నిన్న నొక శత్రు విమానదళం మిత్రనావల ముంగా మీదకు వచ్చెను. మిత్రవిమానాలతో పోరాటం జరిగింది. రెండు శత్రువిమానాలు పడగొట్టబడెను. మిత్రవిమానాలు రెండు కన్పించుటలేదు.

ఉ. వి. జిల్లాలో ఆంధ్రసభ

కార్యదర్శి పర్యటనము

ఆంధ్రమహాసభా కార్యదర్శి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు 23 వ తేదీ ఉదయమునకు నీరుగా నాపడావేరి నాపడా ఉప్పుకొఠారులు, అందు పనిచేయు పనివాండ్రున్న ప్రాంతములు చూచి వారి వారి కష్టములను తెలుసుకొనిరి. సాయంత్రం నాపడాలో లైబ్రరీలోనందు బహిరంగ సభజేసిరి. నాపడా ఉప్పుగిలీలలో పండెడి పుష్పయితర ప్రాంతములకు పోవుటకు వీలులేనందున కూలీలకు పనిలేకుండుట చేతను కూలిలేకపోవుటయు, బియ్యం సరిగా లభించనందున గలుగు యిక్కట్లనుగూర్చి కొందరు మేస్త్రీలు మాట్లాడిరి. బియ్యమునకు 5 డీపోలను పెట్టించుటకు చొరవగా అమ్మించుటకు న్నూ, తిరిగి పుష్పరవాణా యథాప్రకారము నడిపించుటకు తగు ఏర్పాట్లు చేయ ప్రయత్నించుటకు వాగ్దానమిచ్చిరి.

పౌరసభలలో విశాఖపట్నంజిల్లా గౌరవ సందర్భమునుగురించి వారు చేసిన విచారణ వివరములు, రాష్ట్రసమస్య, మున్నగువాటినిగురించి వారుమాట్లాడిరి.

ఈక్రింది తీర్మానములు చేయబడెను.

(1) బియ్యము ఇతర ధాన్యములు, ఈ ప్రాంతమునకు సరఫరా చేయడము లేదు. బ్లాక్ మార్కెట్టులో 2¼ శేర్లు రూపాయకు కొనుట తప్ప, ప్రజలు ఎక్కువగా కొనుటకు రెండవ అవకాశములేదు. కాబట్టి కొలది కాలములో ధాన్యములు కొనుటయే అసాధ్యమగును. ఈ ప్రాంతములో మరి రెండు, మూడు సంవత్సరములవరకు ఏ పంటయు పండే అవకాశములేదు. గాలివానలు, మూలముగ ఉప్పునీరు వ్యవసాయముచేయు పరిపాలనులపై రెండు దినములవరకు నిలచిపోవుటయే ఇందులకు కారణము. ఇందు విషయమై గవర్నమెంటువారున్నూ, సెంట్రల్ స్టోర్సువారును, తక్షశ్రద్ధ తీసికొనవలెనని కోరడమైనది.

(2) వ్యవసాయశాఖవారు ఈ ప్రాంతములో ధూములకు జరిగిన అపారనష్టమును గమనించి ఉచితమైన పరిశీలననుచేసి రైతులకు తగు సహాయము చేయవలసిందని కోరడమైనది.

(3) శ్రీకాకుళం డివిజనల్ లేబర్ కమిటీవారు ఈ ప్రాంతమునుగురించి ఇదివరలో తగిన ఆలోచన చెయ్యలేదు. తగినశ్రద్ధ పుచ్చుకొందురుగాక యని కోరడమైనది.

(4) చౌకధాన్యపుడిపోలు ఈ తాలూకాలో అసమపక్షము కాలుగైనా ఏర్పరచవలసిందని అందులో రాకపోకలు వగైరాలకు అయ్యే అదనపుఖర్చు భరించుటకుగాను ప్రత్యేకపు ఫండు ఏర్పాటు చేయవలసిందని తీర్మానించడమైనది.

(5) పెక్కలితాలూకా ఆంధ్రమహాసభ కాపడాలో నెలకొల్పుతూ గ్రామసంఘములను ఏర్పరచుటకు తీర్మానించడమైనది ఈ పెక్కలి తాలూకాసంఘమువారు పెంటపాలెం నాలుగుసడిపోలలో కలిగే అదనపు ఖర్చుకై తగిన ఫండు యేర్పరచవలసిందని తీర్మానించడమైనది.

తాలూకా ఆంధ్రమహాసభ సంఘానకు ఈ దినమువారు అధికారసభ్యులుగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:—(1) చెన్నూరు వాసుదేవరావు, బి. ఏ.

కార్యదర్శి:—(2) చెన్నూరు సుబ్బారావు

సభ్యులు:—(3) డి. ఎస్. రెడ్డి, (4) డా॥ రామచంద్ర శతపతి, (5) కరణం లక్ష్మణరావు.

24 తేదీ వుదయం శ్రీకాకుళంచేరి శ్రీకాకుళ పట్టణవీధులను, దరిగ్రామములను చూచిరి. తుఫానువల్ల గలిగిన నష్టం శ్రీకాకుళమునకు మిగతాప్రాంతములకంటె హెచ్చుగానే కనున్నదనిరి. పట్నములో పలువురు పెద్దలను కలిసికొని సంభాషణలు జరిపిరి. 25-వ తేదీ ఉదయం కళింగపట్నం వెళ్లిరి. అచ్చట మధ్యాహ్నం సభచేసి అపట్నమునకు గలిగిన నష్టములు తెలుసుకొని మత్స్యకారులు అనుచేపలుపట్టువారి పేటల చూచిరి. అక్కడ కట్టుబట్టలు కూడా లేక చలిబాధ పడుచున్నవారి వస్త్రమును లోటు కనుగొనిరి సాయంత్రమునకు శ్రీకాకుళం తిరిగివచ్చిరి.

హిందూ మహాసభాధ్యక్షత

బెజవాడ, డిశంబరు 1:—

అమృతసరములో జరుగనున్న అ. భా. హిందూమహాసభ రజతోత్సవ సమావేశమునకు అధ్యక్షుడుగా శ్రీ వి. డి. సవర్కారుగారిని నియోజించుటకు నిన్న ఆంధ్రరాష్ట్రీయ హిందూసభ కార్యవర్గమువా లేకగ్రీవముగా నిర్ణయించిరి.

రాష్ట్రీయ హిందూసభా సమావేశమును జనవరిలో మద్రాసునందు జరుపుటకుకూడ సభవారు నిశ్చయించిరి.

మహారాష్ట్ర హిందూమహాసభ

పూనా, నవంబరు 30:—

అమృతసరులో జరిగే అఖిలభారత హిందూమహాసభాధ్యక్షునిగా శ్రీ వి. డి. సవర్కరుగారి పేరును యీదినం సాయంత్రం మహారాష్ట్ర హిందు మహాసభ సూచించెను.



పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

రెక్రూటుమెంటు

ఇండియన్ ఎయిర్ ఫోర్సు

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో యీ దిగువ పనులయందు క్రొయినింగు పొందుటకు అభ్యర్థులను సంప్రదించి సెలెక్టు చేసుకొను నిమిత్తమై బెజవాడ, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు (ఎయిర్ ఫోర్సు) డిశెంబరు మాసములో యీ క్రింది పట్టణములకు విచ్చేయుదురు.

- వైర్లెస్ ఆపరేటర్లు
- ఇన్‌స్ట్రుమెంటు రిపేరర్లు
- ఆర్మరర్లు
- ఎలక్ట్రీషియన్లు
- ఫ్లయిట్ మెకానిక్కులు
- షీట్ మెటల్ వర్కర్లు
- సుమాస్తాలు
- ఫొటోగ్రాఫర్లు వగైరా, వగైరా.

పట్టణములు.	సందర్శించు స్థలములు.	తేదీలు.
ఏలూరు	ట్రావెలర్సు బంగళా	డిశెంబరు 3 (మధ్యాహ్నం) 4 వ తేదీ.
నిడదవోలు	,,	డిశెంబరు 5, 6 తేదీలు.
తణుకు	,,	డిశెంబరు 7 వ తేదీ.
భీమవరం	,,	డిశెంబరు 8, 9, 10 తేదీలు.
పాలకొల్లు	,,	డిశెంబరు 11 వ తేదీ.
నరసాపురం	,,	డిశెంబరు 12, 13 తేదీలు.

దరఖాస్తుదారులు తమ తమ, విద్యా, తదితర యోగ్యతా పత్రములతో సహా హాజరుకావలెను. 18-38 సంవత్సరాల లోపు వయస్సుగల పురుషులు పనికివత్తురు.

చార్గోలావాలీ టీ ఎస్టేట్సు

లిమిటెడ్.

హెడ్డాఫీసు - 31, ఆశుతోష్ ముఖర్జీరోడ్డు, కలకత్తా.

Gram - "Rainbow" - Cal... ఫోన్ పి. కె. 2681.

మిగిలిన వాటాలను విక్రయించుటకు భారతదేశ రక్షణ నిబంధన 94-ఎ, ననుసరించి కేంద్ర ప్రభుత్వమువారి అనుమతి పొందడమయినది.

ప్రస్తుతము 30,000 సాధారణ వాటాలు మాత్రము వాటా 1-కి రు. 10/-లు చొ॥ అమ్మబడు చున్నవి.

అనుమతింపబడిన మూలధనం	రు. 5,00,000/-
జారీచేయబడిన మూలధనం	రు. 4,13,910/-
చందా వేయబడిన మూలధనం	రు. 1,13,910/-

పూర్తి వివరములకు:—బి. ముఖర్జీగారు, మేనేజింగు ఏజెంటు, లేక డార్జిలింగ్ బ్యాంకు లిమిటెడ్ ఏ బ్యాంకునకైనా వ్రాసికొనవచ్చును.

ఇండియా గవర్నమెంటువారు అనుమతియొసగుటలో యే పక్షముయొక్క ఆర్థిక పటుత్వ విషయమైగాని లేక స్టేటుమెంట్లలోని సత్యాసత్యముల విషయములో గాని, తెలిసిన ఉద్దేశ్యాలను గురించిగాని వారు యెట్టి బాధ్యతను వహించలేదనిస్పష్టముగా తెలియజేయడమైనది.

ప్రావిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారి ఆర్డరు

ప్రత్తి నూలు గాని నూలు గుడ్డలు గాని లేక రెండు గాని, మద్రాసు రాష్ట్రములో వ్యాపారము చేయుచున్న వర్తకులు దిగువ తెలిపిన ఫారములో మాదిరిగా, 1948 సం॥ డిశంబరు 10-వ తేదీ లోపుగా తమవద్ద నున్న ముద్రవేయని గుడ్డలు, మరియు నూలుయొక్క స్టేటుమెంటు దాఖలు చేయవలెను.

సరకులు.	10-12-48 తేదీన నిలవ స్టాకు.	బ్యాంకులలో గాని యితర క్రెడిటర్ల వద్ద గాని, తనఖా పెట్టిన స్టాకు. వారి పేర్లు, అడ్రసులతో.
1. కజముల లెక్కలలో మామూలుగా అమ్ముచున్న నూలుగుడ్డలు యావత్తు.	కజములు	కజములు
2. ధోవతులు, చీరలు.	,,	,,
3. సంఖ్యలుగా మామూలుగా అమ్ముయితర సరకులు యావత్తు అనగా, షీట్లు, చడ్డర్సు, టవల్సు వగైరా.	,,	,,
4. పై అయిటములలో చేరని యితర సరుకు యేదైనను అనగా ఫెంట్సు వగైరా.	,,	,,
5. అన్నిరకముల నూలు.	పౌనులు.	పౌనులు.

లెక్కల మార్కు లేని గుడ్డ లేక నూలు విషయములో మాత్రమే యీ రిటరను కోరడమైనదని తెలిసికొనవలెను.

ఈ రిటరను దూప్లికేటులో, సదరు జిల్లా టెక్స్టయిల్ కంట్రోలు ఆఫీసరు గారికి 1943 డిశంబరు 15-వ తేదీ లోపుగా చేరునట్లు పంపవలెను.

ఎస్. వెంకటేశ్వరన్,
ప్రావిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరు,
శాంతోం, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras